సంపుటి: 1 | సంచిక: 252 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in మంగళవారం, 11 ఏప్రిల్ 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

సీబీఐకి ఫిర్యాదు

కేసీఆర్ భూ దోపిడీతో లక్షల కోట్లు దండుకున్నాడని రేవంత్ ఆరోపణ

అక్రమ సొమ్ముతో ఎన్నికల్లో ఖర్చు

కాంగ్రెస్‌ను అస్థిరపరించేందుకు కుట్ర

అంత డబ్బు ఎక్కడిదో చెప్పాలని రేవంత్ డిమాండ్

హైదరాబాద్ ఏప్రిల్ 10 (యదార్థవాది) సీఎం కేసీఆర్ వద్ద లక్షల కోట్ల రూపాయల దోపిడీ సొమ్ము ఉందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. దాంతోనే దేశంలో ఎన్నికల్లో పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు పెట్టారన్న ఆయన,సీఎం కేసీఆర్ రాష్ట్రంలో భూదోపిడీకి పాల్పడ్డారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ను అస్థిరపరి చేందుకు సీఎం కేసీఆర్ కుట్ర చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కర్ణాటకలోనూ వందల కోట్లు ఖర్చు పెట్టేందుకు సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అక్రమ సొమ్ముతో పార్టీలను కొనాలనుకుంటున్నారని, విపక్షాలకు ఇవ్వడానికి అన్ని కోట్లు ఎక్కడివి అని ఆయన ప్రశ్నించారు. దేశంలోని రాజకీయాలను కార్పొరేట్ రాజకీయాలుగా చేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. సిద్ధాంతాలతో నడిచే రాజకీయ పార్టీలను ఎన్నికల నిర్వహణకు, ప్రజా ప్రతినిధుల కొనుగోళ్లకు నిధులు లేవని, కాబట్టి మీకు కావల్సిన వేల కోట్ల రూపాయలను నేను సమకూరుస్తాను. నన్ను నాయకుడిగా మీరు స్వీకరించండి అంటూ సీఎం కేసీఆర్, దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో బేర సారాలు మొదల పెట్టారన్నారు. ఏపీలో జరిగిన ఎన్నికల్లోనూ కేసీఆర్ వేల కోట్లు ఖర్చు పెట్టారనే వార్తలు వచ్చాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఏ ఎన్నికలు వచ్చినా వందలాది కోట్లు ఖర్చు పెట్టాలన్న ఆలోచన తప్ప, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని లేదని ఆరోపించారు.ఒక్క కేసీఆర్ వందమంది దావూద్ ఇబ్రహీంలకు సమానమని సీఎం కేసీఆర్ పై రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ భూదోపిడీపై సీబీఐకి లేఖ రాస్తానని ప్రకటించారు. కేసీఆర్ గజదొంగ, ఆయనతో కాంగ్రెస్ కలువదని స్పష్టం చేశారు. జాతీయస్థాయిలో ప్రతిపక్షాల కూటమికి నాయకత్వం కోసం కేసీఆర్ ఆసక్తిగా ఉన్నట్లు జర్నలిస్ట్ రాజ్‌దీప్ చెప్పారని గుర్తుచేశారు. కేసీఆర్ మోడల్ అత్యంత ప్రమాదకరమైందని తప్పుబట్టారు. కేసీఆర్ దగ్గర లక్ష కోట్ల అవినీతి సొమ్ము ఉందని ఆరోపించారు. భూములను వనరుగా పెట్టుకుని వందల కోట్లు సంపాదిస్తున్నారని, ఉపఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు చేశారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఏపీ ఎన్నికలకూ కేసీఆర్ వందల కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. కర్నాటకలో జేడీఎస్ ద్వారా తన అస్తిత్వాన్ని కాపాడుకునే యత్నం చేస్తున్నారని తెలిపారు. దేశ రాజకీయాలను కేసీఆర్ శాసించాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌ను అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారని,

మిగతా 2లో..

చైనాకు అమిత్ షా హెచ్చరిక

- భారత్ లో సూదిమొనంత జాగాను ఆక్రమించలేరు
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా
- కిబితూ లో 'వైబ్రంట్ విలేజెస్ ప్రోగ్రాం'ను ప్రారంభించిన అమిత్ షా

2లో..

రేపు ఈబీసీ లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు

ఈసారి అగ్రవర్ణ పేద మహిళలకు 15వేల చొప్పున సాయం

2లో..

2లో..

బిఆర్ఎస్ కు ఎన్నికల సంఘం షాక్ !

ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ హోదా

2లో..

మంగళగిరి కోర్టు మెజిస్ట్రేట్ పై విచారణ

- దెబ్బలు తగిలయాని చెప్తే, వైద్య పరీక్షలకు ఎందుకు పంపించలేదు
- బ్రహ్మం చౌదరికి 41 ఏ నోటీసు ఇవ్వకుండా అరెస్ట్
- మంగళగిరి కోర్టు మెజిస్ట్రేట్ పై హైకోర్టు అసంతృప్తి

వరంగల్ సీపీని వదిలేది లేదు

- ఆయన అవినీతి చిట్టా లెక్కలు తీస్తున్నాం
- నా ఫోన్ మాయం చేసింది పోలీసులే
- బలగం సినిమా బంధాలను చూపింది
- కెసిఆర్ మానవ సంబంధాలు కాదు మనీ సంబంధాలే తెలుసు
- బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,ఏప్రిల్10 (యదార్థవాది) సీఎం కేసీఆర్ కు మానవ సంబంధాలు కాదు. మనీ సంబంధాలే ముఖ్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మండిపడ్డారు. గతంలో రేవంత్ రెడ్డిని తన బిడ్డ పెళ్లిని చూడకుండా చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబ విలువలు తెలుసుకోవాలని సూచించారు. బిజెపి నేతలతో కలసి ఆయన బలగం సినిమా చూశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం తప్ప ఇంకేమి లేదన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై లాఠీ చార్జ్ చేసిన మూర్ఖుడు,

మిగతా 2లో..

మూడు బిల్లులకు గవర్నర్ ఆమోదం

సుప్రీంలో కేసు విచారణ వేళ..

తమిళిసై అనూహ్య నిర్ణయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 10(యదార్థవాది) సుప్రీంకోర్టులో తెలంగాణ పెండిరగ్ బిల్లుల ఆమోదం పిటిషన్ పై సోమవారం విచారణ జరగనున్న నేపథ్యంలో గవర్నర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై మూడు బిల్లులను వెంటనే ఆమోదించారు. మరో రెండు బిల్లులను వెనక్కి పంపారు. రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. మరో మూడు బిల్లులను గవర్నర్ తమిళిసై పెండిరగ్‌లో పెట్టారు. గవర్నర్ వద్ద పెండిరగ్‌లో ఉన్న బిల్లుల ఆమోదం కోసం తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. చట్ట సభలు ఆమోదించిన బిల్లులకు గవర్నర్ ఆమోదముద్ర వేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రతి వాదులుగా గవర్నర్

మిగతా 2లో..

కల్వకుంట్ల కుటుంబానికే నీళ్లు, నిధులు, నియామకాలు

ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్‌కు ఒక్కసీటూ రానివ్వను: పొంగులేటి

2లో..

లీకేజీల పేరుతో కేసీఆర్ కుట్రలు

వరంగల్ సీపీ ఎదుట ఈటల హాజరు

2లో..

ఆలయాలలో ప్రార్థనలు చేసిన క్రైస్తవులను

అరెస్టు చేయాలి

విశ్వహిందూ పరిషత్ డిమాండ్

వరంగల్ ఏప్రిల్ 10(యదార్థవాది) గ్రేటర్ వరంగల్ పరిధి ఖిలా వరంగల్ మధ్యకోట లోని ఏకశిల గుట్టపై ఉన్న రామాలయంలో, శంభు రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈస్టర్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవులతో

మిగతా 2లో..

ఇండ్లు లేని.. ప్రతి ఒక్కరికి ఇండ్లు

- 350 ఎకరాలలో ఆక్వా హబ్ ఏర్పాటు
- స్థానికులకే ఉద్యోగావకాశాలు
- అవసరమైతే నైణ్య శిక్షణ ఇప్పిస్తాం
- సిరిసిల్ల పర్యటనలో మంత్రి కెటిఆర్

2లో..

కావాలని కొనుకొని దిరిశాస్త్ర చేశారు. అతి తక్కువ రేటుకి భూములు కట్టబట్టారు. కేసీఆర్ భూదోపిడీ దారాదాసికారా బయట పెడతా. రేపు యశోద హస్పిటల్ కు భూకేటాయింపులపై.. దోపిడీ కోణం బయట పెడతా. రెవిరెడ్డిపైనా ఫ్లైలో అమ్మమ్మనార్ రేవంత్‌రెడ్డి ఆరోపించారు.

బిఆర్ఎస్ కు ఎన్నికల సంఘం షాక్!

హైదరాబాద్ ఏప్రిల్ 10 (యదార్థవాది)జాతీయ పార్టీగా రాణించాలనుకుంటున్న బీఆర్ఎస్ గుర్తింపును ఏపీలో ఎన్నికల సంఘం రద్దు చేసింది.జాతీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి ఆరు శాతం ఓట్లు రాబట్టాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ అంతకు ముందు టీఆర్ఎస్ గా తెలంగాణలో జరిగిన ఎన్నికలలో మాత్రమే విజయం సాధించడం తెలిసిందే.ఆ తర్వాత జబీవల కొద్ది కాలం తేడాతో తెలాస గాయిగా గా అవిపత్రిం చబడింది. ఈ క్రమంలో తెలంగాణ మినహా మరో రాష్ట్రంలో ఏ ఎన్నికలలో పోటీ చేయలేదు. దీంతో జాతీయ పార్టీగా ఎదగాలనుకుంటున్న బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల సంఘం ఈరోజు షాక్ ఇచ్చింది. జాతీయ హోదాకు కావలసిన నిబంధనలు కలిగి ఉండటంలో విఫలం కావడంతో బీఆర్ఎస్ జాతీయ హోదాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది.బీఆర్ఎస్ పార్టీతో పాటు ఎన్సిపి, టీఎంసి సిపిఐ పార్టీలకు కేంద్ర ఎన్నికల కమిషన్ షాక్ ఇవ్వడం జరిగింది. ఇక ఇదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ హోదాను కల్పించడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ గుర్తింపును రద్దు చేయడం జరిగింది.

ఆలయాలలో ప్రార్థనలు చేసిన క్రైస్తవులను అరెస్టు చేయాలి

మొదటిపేజీ తరువాయి..

ప్రార్థనలు నిర్వహించిన పాస్టర్లను వెంటనే అరెస్టు చేయాలని విశ్వహిందూ పరిషత్ కమ్మగూడ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ ఉదయ్ కుమార్ ఒక ప్రకటనలో దేవాదాయ చేశారు. కాకతీయుల అలయాల్లో ప్రార్థనలు నిర్వహించిన క్రైస్తవ పాస్టర్లపై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేకు , ఎంయోజిల్ అధికారులకు, రాష్ట్ర, కేంద్ర పురావస్తు శాఖల, కుడా అధికారులకు, వి. సెంట్ పి నాయకులు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వపరంగా నిందితులపై వెంటనే చర్యలు తీసుకోకపోతే ఈ కార్యాలయాలను విశ్వహిందూ పరిషత్ ,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని ఆయన ఒక ప్రకటనలో హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహానగర ఉపాధ్యక్షులు వెలగందుల రాజు, సేవా ప్రముఖ్ వెల్లి నందిన్ రెడ్డి, బజరంగ్‌ళ్ మహానగర్ సంయోజక్ బండి రోహిత్ యాదవ్, సుంకర ప్రముఖ అదిత్య సాయి, గూదూరు ప్రవీన్, ధర్మాచార్య సంపర్క ప్రముఖ గూదూరు రాకేష్, హనుమకొండ ప్రకంర అధ్యక్షులు గద్దం కిరణ్, బల్లి పవన్, జక్కుల ప్రమోద్ వైత బాలాజీ సింగ్, శివ ప్రసాద్, ప్రవీణ్ తదితర విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌ళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడు బిల్లులకు గవర్నర్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

కార్యదర్శి, కేంద్ర న్యాయశాఖ కార్యదర్శిని చేర్చింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ధర్మాసనం ముందు విచారణ జరగవుంది.ఇప్పటి వరకు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులు.. ఆజాంజాహీ ఇండస్ట్రియల్ ఏరియా (టర్కియేజ్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ లీజు) (సవరణ) బిల్లు తెలంగాణ మున్సిపల్ చట్టాల (సవరణ) బిల్లు తెలంగాణ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ బిల్లు యూనివర్సిటీ ఫెప్ ఫారెస్ట్ తెలంగాణ బిల్లు తెలంగాణ యూనివర్సిటీస్ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ బిల్లు తెలంగాణ మోటార్ వెహికల్స్ టాక్సేషన్ (సవరణ) బిల్లు తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు (స్థాపన, నియంత్రణ) (సవరణ) ప్రొహిబిషన్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు తెలంగాణ పంచాయతీ రాజ్ (సవరణ) బిల్లులతెలంగాణ మున్సిపాలిటీల నిబంధనల చట్ట (సవరణ) బిల్లు. గత కొన్ని రోజులుగా గవర్నర్ తమిళి సై వద్ద పలు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. వాటిని ఆమోదించాని కోరుతూ రాష్ట్ర సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గవర్నర్ వద్ద బిల్లుల ఆమోదాన్ని అలస్యం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తి, ప్రజల ఆకాంక్షకు విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది. మొత్తం 10 బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై గవర్నర్ కార్యదర్శితో అడిషనల్ సోలిసిటర్ జనరల్ ఇంతకుముందే చర్చించారు. రాజ్యాంగంలోని 200వ అర్టికల్ ప్రకారం గవర్నర్ బిల్లుకు ఆమోదం చరు లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపాలని పిటిషన్‌లో ప్రభుత్వం పేర్కొంది.

ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లు

సిరిసిల్ల,ఏప్రిల్10(యదార్థవాది) సిరిసిల్ల జిల్లాలో 350 ఎకరాలలో ఆక్వా హబ్ ఏర్పాటు చేయనున్నామని, అందులో స్థానిక పిల్లలకే ఉద్యోగావకాశాలు కల్పిస్తామని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. దీర్ఘదంచ నుంచి పలు పోయిన వాళ్లంతా వాపస్ వస్తున్నారని చెప్పారు. గ్రామంలో జూనియర్ కాలేజీని ఏర్పాటు చేసుకుంటామన్నారు. దీర్ఘ పంచకు తగ్గలో ఒక పీహెచ్‌సీని తీసుకొస్తామని, గ్రామంలని ప్రభుత్వ పాఠశాలలో టీర్ర కొరత లేకుండా చూస్తామని వెల్లడిరచారు. మంత్రి కేటీఆర్ సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు. తంగళ్లపల్లి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. తంగళ్లపల్లి మండలంలోని దీర్ఘచంలో సబ్‌స్టేషన్ ప్రారంభించారు, ఎస్సీ కమ్యూనిటీ హాల్, మండిరాడ్ సంపు భవన్‌కు శంకుస్థాపన చేశారు. గ్రామంలో అంబేద్కర్, చాకలి ఐలమ్మ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇప్పించే బాధ్యత తనదని చెప్పారు. రోడ్ల అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. గృహాలక్ష్మి పథకం కింద అర్హులకు రూ.3 లక్షల సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. దీర్ఘదంచలో రూ.12 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. గ్రామంలో అప్పర్ ప్రైమరీ స్కూల్‌ను ఏర్పాటు చేసుకుంటామని చెప్పారు. దళితులలో ఉన్న వేరభిన్నాన్ని నిర్మూలించేందుకే దళిత బంధు కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు.

రేపు ఈబీసీ లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు

అమరావతి,ఏప్రిల్10 (యదార్థవాది) ఎపిలోని మహిళలకు జగన్ సర్కార్ శుభవార్త ప్రకటించింది. వైఎస్సార్ ఈబీసీ నేస్తం నగదును ఈ నెల 12న లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయబోతున్నట్లు తెలిపింది. ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఈ కార్యక్రమం జరగనుంది. బటన్ నొక్కి నేరుగా అర్హుల ఖాతాల్లో నగదు జమ చేస్తారు. కమ్మ, రెడ్డి, క్షత్రియ, బ్రాహ్మణ, వెలమ వంటి అగ్రవర్ణాలకు చెందిన పేదల కోసం జగన్ సర్కార్ ఈ స్కీమ్ తీసుకువచ్చింది. ఈ వర్గాలకు చెంది ఉండి.. 45 ఏళ్ల నుంచి 60ఏళ్ల మధ్య వయసున్న పేద మహిళల ఖాతాల్లో రూ.15వేలు జమ చేయనున్నారు. ఇలా ఏటా రూ. 15వేల చొప్పున మూడేళ్లలో మొత్తం రూ. 45,000 అర్హత సాయం అందించనుంది ప్రభుత్వం. ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరాలంటే కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయి. గ్రామాల్లో అయితే ఆదాయం నెలకు 10 వేలకు మించకూడదు. అదే పట్టణాలు అయితే ఈ పరిమితి 12 వేలుగా ఉంది. మాగాణి 3 ఎకరాల కన్నా తక్కువ.. మెట్ట భూమి 10 ఎకరాల కన్నా తక్కువ ఉండాలి. మాగాణి, మెట్ట కలిపి ఉంటే.. 10ఎకరాల కంటే తక్కువ ఉండాలి. ఒకవేళ మున్సిపాలిటీల్లో స్థలం ఉంటే అది 750 చదరపు అడుగుల కన్నా ఎక్కువ ఉండకూడదు. అలాగే ఫ్యామిలీలో ఎవరూ గవర్నమెంట్ జాబ్ చేస్తున్నవాళ్లు, పింఛన్ తీసుకుంటున్నవాళ్లు ఉండకూడదు. ఈ రూల్ విషయంలో పొరుగున్న కార్పొరేషన్లకు మినహాయింపు ఉంది. అలానే ఫ్యామిలీలో ఎవరికీ ఫోర్ వీలర్ ఉండొద్దు. అలానే ట్యాక్సీ, కట్టేవారు కూడా ఉండకూడదు. అర్హులైన మహిళ పేరు మీద ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా ఉండాలి. పరుసు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా 45 ఏండ్ల 60 ఏళ్ల మధ్య వయసు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద మహిళలకు ఆర్థిక సాయం చేస్తుంది జగన్ ప్రభుత్వం. అలాగే వైఎస్ఆర్ కాపునేస్తం ద్వారా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల్లోని పేద అక్కచెల్లెమ్మలకు కూడా సాయం అందిస్తుంది. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు చెందిన 45 నుంచి 60 ఏళ్ల వయసు గల పేద మహిళలందరికీ లబ్ధి చేకూర్చే క్రమంలో మేనిఫెస్టోలో పెట్టిన పోయిన అగ్రవర్ణాలకు చెందిన పేద మహిళల కోసం వైఎస్సార్ ఈబీసీ నేస్తం స్కీమ్ ప్రవేశపెట్టింది.

చైనాకు అమిత్ షా హెచ్చరిక

ఆటానగర్ ఏప్రిల్ 10 (యదార్థవాది) భారతదేశానికి చెందిని నూరిమెంతల భూభాగాన్ని కూడా ఎవరూ ఆక్రమించుకోలేరని, దేశంపై చెడు దృష్టి సారించే సాహసం కూడా ఎవరూ చేయలేరని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. అది సాధ్యం కూడా కాదన్నారు. అలాంటి ప్రయత్నాలను తిప్పికొడతామన్నారు. ఈ విషయంలో కేంద్రం దృఢనిశ్చితంతో ఉందని పరోక్షంగా చైనాకు హెచ్చరించారు. అరుణాచల్ ప్రదేశ్ లోని కిబితూ లో వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రాంను దేశానికి అంకితం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, సరిహద్దులను ఆంధ్రా విలేజస్ సరిహద్దు పోలీసులు, భారత ఆర్మ కలిటిరిపుల్లా చూస కుంటున్నారని, ఈ పరిణితో భారతీ చెడుకన్ను వేసే సాహసం ఎవరూ చేయలేరని అన్నారు. దేశ ప్రజలందరూ ఇవాళ ప్రభాతంగా ఇళ్లలో సిరిసిన్నారంలో అందుకు మన సరిహద్దుల్లో దేయంరపట్ల పహారా కాస్తున్న మన జవిటీమ్ జవాన్లు, ఆర్మీ కారణం. దుష్టన్నా గంతో మన భూభాగంపై కన్నేసే సాహసం ఎవరూ చేయలేరు. ఈ విషయాన్ని మనం ఇవాళ చాలా గర్వంగా చెప్పుకోవచ్చు. జవాన్ త్యాగాలకు నేను సెల్యూట్ చేస్తున్నా. 1962లో ఒక్కుడ భూమిని ఆక్ష మించుకునేందుకు వచ్చిన వారెవరైతే ఉన్నారో వారు ఇవాళ మీ దేశభక్తి కారణంగా మెళ్ళి వెళ్లలో యాలు ఆని నైనాన పరీక్షలాగా ఉద్దేశించి అమిత్‌షా అన్నాడు.మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన లుక్ ఈస్ట్ పాలసీతో ఈశాన్య రాష్ట్రాల్లో ప్రగతిపథంలో దూసుకెళ్తున్నాయని, ఇప్పుడు ఆ ప్రాంతాలు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నాయని హోం మంత్రి అన్నారు. 2014కు ముందు ఈశాన్య ప్రాంత మంత్రి కల్లోభిత ప్రాంతంగా ఉండేవని, గత రెండ్రెండు ఏళ్లలో మోదీ తీసుకువచ్చిన లుక్ ఈస్ట్ పాలసీతో అభివృద్ధి కొత్తపుంతను తొక్కుతోందని చెప్పారు. వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రాంలో కిబితూ మొదటి గ్రామమని అయన అభివర్ణించారు. ఇది చిట్టచివరి గ్రామం ఎంతమాత్రం కాదని అయన స్పష్టం చేశారు. గతంలో తాను ఇక్కడికి వచ్చినప్పుడు దేశంలోని చివరి గ్రామాన్ని దర్శిస్తున్నారని తనతో అనేవారని, అయితే ఇవాళ తాను ఒక విషయం చెప్పదలచుకున్నానని, కిబితూ ఎంతమాత్రం చివరి గ్రామం కాదని, మొదటి గ్రామమని అన్నారు. 2022'23 నుంచి 2025'26 ఆర్థిక సంవత్సరాలకు రూ.4,800 ఆర్థిక కేటాయింపులతో కేంద్ర ప్రాయోజిత పథకమైన వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్‌కు మోదీ సారథ్యంలోని కేంద్రం ఆమోదం తెలిపిందని చెప్పారు. గుర్తించబడిన సరిహద్దు గ్రామాలలో నివసించే ప్రజల జీవన నాణ్యతను మెరుగుపర చడం, ఉత్తర సరిహద్దులోని ఖాళీ గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం ఈ పథకం లక్ష్యమని చెప్పారు. తొలి విడతగా 662 గ్రామాలు గుర్తించామని, అందులో 455 గ్రామాలు అరుణాచల్ ప్రదేశ్‌లో ఉన్నాయని తెలిపారు.

పంజరంలోంచి బయటపడ్డాను

సస్పెన్షన్‌పై జూపల్లి స్పందన

హైదరాబాద్, ఏప్రిల్ 10 (యదార్థవాది) బీఆర్ఎస్ పార్టీ నుంచి తనను సస్పెండ్ చేసినందుకు చాలా ఆనందంగా ఉందని మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పంజరంలో నుంచి బయటపడినట్లు ఉందన్నారు. దొరలగడి నుంచి బయటకు వచ్చినట్లనిపిస్తుందన్నారు. ఆ సందర్భంగా సోమవారం ఆయన ఎమ్మెల్యే క్వార్టర్స్ దగ్గర మీడియాతో మాట్లాడుతూ, పార్టీ సభ్యత్వం చేస్తామంటే కూడా ఫుస్తకాలు ఇవ్వలేదన్నారు. తనను ఎందుకు సస్పెండ్ చేస్తున్నారో సీఎం కేసీఆర్ చెప్పాలన్నారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పు సస్పెండ్ చేయాలన్నారు. బీఆర్ఎస్ బందారం బయటపడుతుందనే తనను సస్పెండ్ చేశారని జూపల్లి కృష్ణారావు అన్నారు. అంతకుముందు ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు జూపల్లి కృష్ణారావు వచ్చారు. అయనను అసెంబ్లీ భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. సీక్రెట్ అనుమతి లేదని చెప్పారు. దీంతో భద్రతా సిబ్బందితో జూపల్లి కృష్ణారావు వాగ్వాదానికి దిగారు. సీక్రెట్ అధికారి మేరకే అనుమతి లేదని భద్రతా సిబ్బంది తెలిపారు. కాగా ఖమ్మం రాజకీయం అసక్తికరంగా మారుతోంది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్మీయ సమ్మేళనానికి. పలువురు బీఆర్ఎస్ కీలక నేతలు హాజరుతారని ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ అసంతృప్తి నేతలంతా ఏకతాటిపైకి వస్తారని.. ఇప్పటికే జూపల్లి, పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. జూపల్లి వ్యాఖ్యలు బీఆర్ఎస్ అధిష్టానం సీరియస్‌గా తీసుకుంది.ఈ నేపథ్యంలో ఆ ఇద్దరు నేతలకు ముఖ్యమంత్రి కేసీఆర్ షాక్ ఇచ్చారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అదేశాలు జారీ చేశారు. కాగా ఈ ఇద్దరు నేతలు అనుచరులతో కలిసి అత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌పై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. గత పీడారిన్నర నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీపై ఆగుపాలో ఉంటూ పస్తున్నారు. సీఎం కేసీఆర్‌పై బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. అయినప్పటికీ అధిష్టానం అయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా అయన మద్దతుదారులపై బీఆర్ఎస్ అధిష్టానం వేటు వేసింది. దమ్ముంటే తన్ని వేటు వేయాలని ఇప్పటికే పొంగులేటి నవాల్ విసిరారు. ఈ క్రమంలో నిన్నటి అత్మీయ సమ్మేళనంలో పొంగులేటి మాట్లాడుతూ అయనను సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంది.

కల్వకుంట్ల కుటుంబానికే నీళ్లు, నిధులు, నియామకాలు

ఖమ్మం,ఏప్రిల్ 10(యదార్థవాది)ఉమ్మడి ఖమ్మం జిల్లా అసెంబ్లీ సీట్లలో బీఆర్ఎస్ నాయకులను ఒక్కరిని కూడా అసెంబ్లీ మెట్లు ఎక్కనీయనని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నవాల్ చేశారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారంటూ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) సస్పెండ్ చేసింది.అంతకు ముందు పొంగులేటి సస్పెండ్ పై స్పందించారు.సోమవారం ఖమ్మంలో ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2018లో వచ్చిన ఒక్క సీటు కూడా మీకు రిజర్వేషన మీ పార్టీలో ఎవరికీ గౌరవం లేదు.కొద్ది రోజులలో అందరం బయటకు వస్తారన్నారు.గత వంద రోజులుగా గుర్తుకు రాని సస్పెన్షన్.జూపల్లి ఖమ్మం రాకతో ఎందుకు గుర్తుకు వచ్చింది.నన్ను రాజకీయ సమాధి చేయాలని చూసింది నిజం కాదా అని ప్రశ్నించారు.నా కొడుకు రినవేన్ కు వచ్చిన ప్రజలను చూసి కళ్ళు కుట్టాయా?. నన్ను నమ్ముకున్న వేలాది మందిని ఇబ్బంది పెట్టి, ఎలాంటి పదవులు ఇప్పకకోయినా మిమ్మల్ని నమ్మి ఉన్నాను ఇప్పటి వరకు. నే నమ్మిన సిద్ధాంతం కోసం, నన్ను ఆశీర్వదించే ప్రజల కోసం ఎంతవరైనా పోరాడతా అన్నారు.రాజకీయంగా నన్ను ఇబ్బందులకు గురి చేయవచ్చు కానీ ప్రజలలో ఉన్న నన్ను ఏమి చేయలేరు.సింగరేణి ఎన్నికలలో 32రోజులు కొత్తగూడెంలో ఉండి పని చేసినా మీరిచ్చిన గౌరవం ఏమిటన్నారు.తండ్రిలా భావించా, స్వీనరికి రెండు కోట్లు రూపాయలు ఇచ్చినా దక్కిన గౌరవం ఏమిటి.మీ మాటలు మేడి పండులే అయ్యాయి. తెలంగాణ ఉద్యమంలో యోధానుయోధులను ఎలా ఆగౌరవ రిచారో, ఇప్పుడు నాకు అదే జరిగింది.అందుకే నా ప్రజలకు నేను క్షమాపణ చెప్పుకుంటున్నాను.ప్రజలలోకి వెళ్లాను,ప్రజాలలోనే ఉంటాను. భగవంతుడు తప్ప చేసిన వారి అందరినీ శిక్షిస్తారన్నారు.ఒకే కుటుంబ మనే మీరు ఇప్పటి వరకు పోకాత్ నోట్స్ ఎందుకు ఇవ్వలేదు. కోర్టులు శిక్షలు విధించినా, కోర్టులేమిటని ముద్దాంబలను అదుగారాదు. పార్టీల నుండి బయటకు పంపేటప్పుడు కనీసం విజ్ఞత లేదు ఇప్పుడు మిమ్మల్ని తప్పుచదుకున్నాను. నీళ్లు నదులు నియామకాల కల్పకుంట్ల కుటుంబా నికి వరదలా వెల్లాయి. కేసీఆర్ కుటుంబమే బంగారు కుటుంబం అయ్యింది.ఒక్క ఖమ్మం జిల్లానే కాదు,నాలా నష్టపోయిన వందలాది మంది నేతలలో రాజకీయ నిర్ణయం తీసుకుంటా" అని పొంగులేటి పేర్కొన్నారు.

లీకేజీల పేరుతో కెసిఆర్ కుట్రలు

హన్మకొండ,ఏప్రిల్10(యదార్థవాది) టెన్త్ హిందీ పేపర్ లీకేజీ కేసులో హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సోమవారం వరంగల్ దీపీఎ ఎదుట హాజరయ్యారు. అయన ఫోన్‌కు ప్రశ్నపత్రం వెళ్లడంపై పోలీసులు నోటీసులు ఇవ్వడంతో సోమవారం ఈటల వరంగల్ దీపీఎ ఎదుట హాజరయ్యారు. అనంతరం బీజేపీ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నా నియోజకవర్గం నుంచి ఓ కార్యకర్త మెసేజ్ పంపాడు. కానీ నేను ఆ మెసేజ్ ఓపెన్ కూడా చేయలేదు. నేను బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధిని. నాకు ప్రశ్నలో నుండి ఎలాంటి మెసేజ్, ఫోన్ రాలేదు. సెల్‌ఫోన్‌తో నహా హాజరయ్యాను అని తెలిపారు. 30 లక్షల మంది టెన్తాలతో చెలగాటమడుకుంటున్న కేసీఆర్ ప్రజల దృష్టిని మరల్చడం కోసమే ఈ కేసులు పెడుతున్నా రని ఆరోపించారు. బీజేపీ వృద్ధికే శక్తులకు ఎన్ని కోళ్లయినా ఖర్చు చేస్తా అంటూ న్నారన్నారు. తెలంగాణ ప్రజలు అనేక ఇబ్బందులతో అల్లాడుతుంటే పట్టించుకోని సీఎం తన ఖజానా నింపుకుంటూ న్నారని అయన విమర్శించారు. బీజేపీ పార్టీ పిలుల భమిషన్ కోరే పార్టీ అని స్పష్టం చేశారు. టీకేజీ అడ్డం అని టీకేజీకి అస్కాంపే లేదని తేల్చిచెప్పారు. కేసీఆర్ ప్రగతి భవన్‌లో కూర్చుని కుట్రలు చేశారని ఆరోపించారు. కుట్ర పూరితంగా తన చేతిలని అధికారులను ఆడ్డం పెట్టుకొని కేసులు పెట్టారని అన్నారు. దేశంలోనే రిచ్చెస్ట్ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. పోలీసులు అడిగిన ప్రతి ప్రశ్నలకు సమాధానం చెప్పినట్లు తెలిపారు. ప్రశాంత్ ఫోన్ చేశాడు అని అడిగిన దానికి ఫ్రశాంత్‌తో పరిచయం ఉందా అని అడిగాం. లేదని చెప్పానని అన్నారు. ఎనిమిదేళ్ల కాలంలో ఇన్ని వేల కోట్లు ఎలా వచ్చాయో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. వేదలకు ఇచ్చిన 50 ఏళ్ల నాటి అస్ట్రేస్ భూములు కూడా లాక్కున్న చరిత్ర కేసీఆర్‌ది. నీ కుట్రలు, కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. విచారణ మూగిసిన అనంతరం ఈటల తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. మరోవైపు ఈ కేసుకు సంబంధించి ఈటల పీఏలు ఇప్పటికే పోలీసుల ఎదుట హాజరైన విషయం తెలిసిందే.

మధిర, ఏప్రిల్ 10 (యదార్థవాది): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరుతున్నాయని పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు,జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిఐ చైర్మన్ కూరాకుల నాగభూషణం పేర్కొన్నారు. సోమవారం మధిర మండలం మాటూరు పేట గ్రామంలో జడ్పీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన మధిర మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీదే అధికారం అని యావత్ దేశం మొత్తం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుందన్నారు.రాష్ట్రంలో కెసిఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు.చింతకాని మండల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తాం అన్నారు.మండల వ్యాప్తంగా దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. రానున్న ఎన్నికల్లో మధిర గడ్డపై కూడా గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని స్పష్టం చేశారు.సమావేశం అనంతరం కార్యకర్తలకు స్వయంగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు భోజనాలు ఒడ్డించి వారితో కలిసి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బనగానపల్లె మండల సర్వసభ్య సమావేశం

హాజరైన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె, ఏప్రిల్ 10 (యదార్థవాది): బనగానపల్లె పట్టణంలోని పొదుపు భవనంలో ఎంపీపీ మానసవీణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో శివరామయ్య నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం సభలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైద్య విద్య తాగునీటి సమస్య, విద్యుత్ సమస్యపై అధికారులతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివరామయ్య, బండి బ్రహ్మానంద రెడ్డి, అల్లే సురేష్ రెడ్డి, ఇంకా తదితర సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

చనుగొండ్లలో.. మా నమ్మకం నువ్వే జగనన్న

బనగానపల్లె, ఏప్రిల్ 10 (యదార్థవాది): అవుకు మండలంలోని చనుగొండ్ల గ్రామంలో, మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమంలో భాగంగా గ్రామ వైసీపీ నాయకుడు, వల్లపు రెడ్డి రామిరెడ్డి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారు వివరించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్లను ఇంటింటికి వెళ్లి అతికించి జగన్ ప్రభుత్వంలో మంచి జరిగిందా లేదా అని వారు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మమ్మ, గ్రామ వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉండదని పేర్కొన్నారని, అయినా నిత్యం ప్రజల మధ్యే ఉన్న తాను ప్రజాసేవ కోసం వారిని ఒప్పించి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. మంత్రిగా బాధ్యతలు తీసుకొని ప్రజలకు సేవ చేయడం తన తల్లిదండ్రులు చూసి ఎంతో సంతోషపడ్డారని గుర్తు చేసుకున్నారు. ఒకప్పుడు ఏమాత్రం అభివృద్ధి చెందని మహబూబ్ నగర్ నేడు కళ్ళముందే ఊహించని విధంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుండడం ఎంతో సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని ఊహించని స్థాయిలో అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని కార్యకర్తలకు సూచించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత వ్యవసాయం

వారపు సంతల్లో గేటు వసూళ్లకు బ్రేక్

చంద్రగిరి, ఏప్రిల్ 10 (యదార్థవాది) పల్లె వాసులకు నిత్యావసరాలను అందించడం, రైతులు వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడానికి వారపు సంతలు, రోజు వారీ సంతలు వేదికలవుతున్నాయి. వందలాది మంది కొనుగోలు దారులు, అమ్మకం దారులతో కనిపించే వారపు సంతలు, రోజువారీ సంతల నుంచి పంచాయతీల ఆదాయం కోసం గేటు వసూలు చేయడం ఆనాదిగా వస్తున్న ఆచారం. ఆ విషయం గమనించిన చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వారపు సంతల్లో ఉచితంగా అమ్ముకునే వెసులు బాటు కల్పిస్తున్నట్టు రైతులకు తీపి కబరు చెప్పారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి తీసుకున్న కీలక నిర్ణయంతో వారపు సంతలకు వచ్చే రైతులకు ఊరట లభించింది.పాకాల మండలం పాకాల వారపు సంతలో ఉచిత భోజనాల పంపిణీకై వచ్చిన ఎమ్మెల్యే చెవిరెడ్డి సంతలో పర్యటించారు. అదే సమయంలో కొంత మంది మహిళా రైతులు కాయగూరలు అమ్ముకోవాలంటే వందల రూపాయలు గేటు కట్టాల్సి వస్తోందని, ఉచితంగా అమ్ముకునేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల కోరిక మేరకు ఒక్క క్షణం ఆలోచించకుండా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పంచాయతీ అధికారులతో చర్చించి కీలక నిర్ణయం తీసుకున్నారు. చెవిరెడ్డి తీసుకున్న నిర్ణయంతో గేటు వసూళ్లకు బ్రేక పడింది. ఇకపై రైతులు వారపుసంతలు, రోజువారీ సంతలో తమ పంటలను ఉచితంగా అమ్ముకునేందుకు అవకాశం లభించింది. రైతుల్లో ఆనందం చెవిరెడ్డికి సత్కారం చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా వారపు సంతలో నేటి నుంచే ఉచితంగా అమ్మకాలకు అనుమతించడం, ఆ విషయాన్ని స్వయంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి అక్కడి రైతులతో చెప్పడం వల్ల వారి ముఖాల్లో ఆనందం నిండుకుంది. పలువురు మహిళా రైతులు పూలమాలలు తీసుకు వచ్చి చెవిరెడ్డిని సత్కరించి జేజేలు కొడుతూ అభినందనలు తెలిపారు. తాము అడిగిన వెంటనే నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డికి ఎల్లప్పుడూ కృతజ్ఞతగా ఉంటామని స్పష్టం చేశారు.

సిపిఐ సీపీఎం నేతలకు.. గుడిసెవాసుల వినతి పత్రం

అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 10 (యదార్థవాది): రంగారెడ్డి జిల్లా అబ్దులపూర్ మెట్ మండలం కుంట్లూరు గ్రామ రెవిన్యూ పాపాయిగూడలోని సర్వే నం. 215 నుండి 224లో భూదాన భూమిలో గత రెండు నెలల క్రితం వేలాది మంది పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు సిపిఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. వీరికి ఇంటి జాగకోసం భద్రత హక్కు కల్పనకు ప్రభుత్వం నుంచి సహాయ సహకారం అందించాలని కోరుతూ సోమవారం సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్ర చారీ ఆధ్వర్యంలో ఉమ్మడి కమ్యూనిస్ట్ పార్టీల సమావేశానికి హాజరైన సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి భూ వివరాలతో కూడిన మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు సానుకూలంగా మాట్లాడినట్టు నాయకులు చెప్పారు. ఈ విషయంలో స్థానిక రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం నివాసిత గుడిసెవాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, హ్యాండ్ మైక్ తో ప్రతిరోజు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ప్రయివేట్ భూకబ్జా దారులకు వత్తాసు పలకటం ఎంతవరకు సమంజసం అని వాపోయారు. ఈ భూమికి సంబంధించిన పత్రాలు మా దగ్గర ఉన్నాయని ప్రయివేట్ వ్యక్తులు పత్రాలను మార్చే ప్రయత్నం చేస్తూ కోర్టులను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఇది ముమ్మాటికీ భూదాన భూమి అని పేదలకు చెందాల్సిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్,పాపాయిగూడ భూ పోరాట కమిటీ సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, వేణు, ఏశాల నర్సింహా, దాసరి ప్రసాద్, చిర్ర శేఖర్, సక్క నాయక్, పుల్లయ్య, కేతరాజు నర్సింహా, పొన్నాల యాదగిరి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవజాత శిశువు సంరక్షణ తప్పనిసరి

జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్.రవిందర్ యాదవ్

తాండూరు, ఏప్రిల్ 10 (యదార్థవాది): ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి, బాలింతల ఇంటింటికి సందర్శించి నవజాత శిశువు ఆరోగ్యం విషయంలో బాలింతలకు ఆరోగ్య సూచనలు, సలహాలు ఇవ్వాలని, నవజాత శిశువు ఆరోగ్యమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవిందర్ యాదవ్, జిల్లా ఆశా నోడల్ అధికారిణి లక్ష్మి ఆశా కార్యకర్తలకు సూచించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవిందర్ యాదవ్ నూతన శిక్షణ కేంద్రం లాంఛనంగా, జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు డివిజన్ పరిధిలోని 9 ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని 3వందల మంది ఆశా కార్యకర్తలకు సోమవారం నుండి 14వ తేదీ వరకు మొత్తం ఐదు రోజులపాటు అన్ని ఆరోగ్య కార్యక్రమాలను అనుసరించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. గతంలో శిక్షణ కేంద్రం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉండేది, దీంతో ఆశా కార్యకర్తలకు ప్రయాణం చేయడానికి ఇబ్బందులకు గురయ్యే వారు, అయితే ఇకనుండి శిక్షణ కార్యక్రమాలు ఇక్కడే నిర్వహిస్తుండడంతో, ఆశా కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తూ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షకులు అమృత, టీబీ ఆరోగ్య పర్యవేక్షకులు అంబిక, యు.డి.సి.టి రాజేశ్వరి, డేటా ఎంట్రీ ఆపరేటర్ నీలప్ప, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల నినాదం.. మా నమ్మకం నువ్వే జగనన్న

ప్రజల సమ్మతితో ప్రతి ఇంటికీ స్టిక్కర్లు: నక్క గాంధీ

హనుమాన్ జంక్షన్ఎ, ఏప్రిల్ 10 (యదార్థవాది): 'మా నమ్మకం నువ్వే జగన్' అనేది ప్రజల నినాదమని రాష్ట్ర నాటక రంగా డైరెక్ట్ నక్క గాంధీ తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. అందుకే 'జగనన్నే మా భవిష్యత్' అని జనం అంటున్నారని చెప్పారు. సోమవారం వేలేరు రేమల్లి వీరవల్లి రంగన్నగూడెం మలవల్లి గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని నక్క గాంధీ లాంఛనంగా ప్రారంభించారు. ప్రజాప్రతినిధులతో పాటు వైసీపీ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి పలు కుటుంబాలను నేరుగా కలిశారు. చంద్రబాబు పాలనకు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు తేడాను వివరించి ప్రజల మద్దతు కోరారు. భవిష్యత్‌లోనూ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా ఉంటారా? సంక్షేమ పథకాలు అందుతున్న తీరు బాగుందా? ఇంకా ఏమైనా మార్పు చేయాలా? అని ప్రజల అభిప్రాయం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు ఎంపీపీ యర్రగొర్ల నగేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కోటి 60 లక్షల కుటుంబాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పార్టీ గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు కలవడమే లక్ష్యంగా 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఈనెల 20వ తేదీ వరకు దాదాపు 14 రోజులు ప్రజలతో మమేకమవుతామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్ల 10 నెలలుగా సీఎం జగన్ నాయకత్వంలో క్లిష్టపరిస్థితుల్లో కూడా సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. ఈ సందర్భంగా బాపులపాడు జడ్పిటిసి కొమరవెల్లి గంగాభవాని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో జగన్ చేసిన వాగ్దానాలను 98 శాతం అమలు చేసినట్లు తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇంత పెద్ద ఎత్తున ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. ఎక్కడా అవినీతి, పక్షపాతం లేకుండా పథకాలు అందిస్తున్నామని, అందరికీ సంక్షేమం అందించిన ఘనత తమ ప్రభుత్వానిదని చెప్పారు. పరిపాలనలో నూతన సంస్కరణలు తెచ్చి ప్రజల వద్దకు పాలన చేరువ చేశామన్నారు. సచివాలయ వ్యవస్థ తెచ్చి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మూడేళ్ల 10 నెలల్లో రెండు లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారులకు అందజేసిన ఘనత తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదని అన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా ఏపీని ఆదర్శంగా తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించలేదని చెప్పారు. మరో ఏడాదిలో ఎన్నికలు వస్తున్నాయని తెలిసి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. పేదల పక్షాన తమ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ తరం బాగుపడాలన్నా భవిష్యత్ తరాలకు ఉజ్వల భవిష్యత్ ఉండాలన్నా వైసీపీ అధికారంలో ఉండాలని, జగన్ సీఎంగా కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నట్లు చెప్పారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి క్లస్టర్ పరిధిలో రోజూ 10 నుంచి 15 కుటుంబాలను కలిసి ప్రజామద్దతు కోరనున్నట్లు తెలిపారు. ఆ తర్వాత ప్రజల సమ్మతితో ప్రతి ఇంటికీ స్టిక్కర్లు అందిస్తామన్నారు. మండల కన్వీనర్ శేషగిరి మాట్లాడుతూ పేదలకు ఏదైనా మంచి జరిగిందంటే అది జగన్ సీఎం అయిన తర్వాతేనని చెప్పారు. భవిష్యత్‌లో ఇంకా మంచి జరగాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు పిఎసిఎస్ అధ్యక్షుడు యర్రంశెట్టి వెంకట రామాంజనేయులు, మండల జడ్పిటిసి కొమరవెల్లి గంగా భవాని, మండల పార్టీ కన్వీనర్ అవిర్నేనీ శేషగిరి, మండల ఎంపిపి యర్రగొర్ల నగేష్, కాకులపాడు కానుమోలు పెరికీడు గ్రామల సర్పంచ్ లు పాల్గొన్నారు.

ఘనంగా భద్రకాళి బోనాలు

దోర్నకల్, ఏప్రిల్ 10 (యదార్థవాది): గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో నిర్వహించు భద్రకాళి అమ్మవారి బోనాల మహోత్సవం మహిళలు ఆడబిడ్డలతో ఘనంగా నిర్వహించామని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు శెట్టి అమరేందర్ అన్నారు, ఆదివారం మండలంలోని పెరుమాండ్ల సంకీస గ్రామంలో గ్రామ దేవతగా కొలుస్తూ భద్రకాళి అమ్మవారి బోనాల వేడుకను డీజే పాటలతో బొద్రాయి అమ్మవారికి నీలాభిషేకం చేసి గ్రామంలో భారీ ఊరేగింపుగా బోనాలు చెల్లించి మొక్కులు చెల్లించారు, ఈ సందర్భంగా శెట్టి అమరేందర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు కులమతలకు అతీతంగా బోనాల వేడుక నిర్వహిస్తూ గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలు పాడిపంటలతో ఉండాలని అమ్మవారిని వేడుకుంటూ ప్రతి సంవత్సరం పార్టీలకతీతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసం వెంకన్న మంద వీరారెడ్డి గండు బాబు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం.. నిర్మాణ పనులు ప్రారంభం

కరీంనగర్, ఏప్రిల్ 10 (యదార్థవాది): వెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేగురుపల్లి గ్రామ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణ పనులను సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాజిదా అతహరి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపకేంద్రం ద్వారా ఆరోగ్య సేవలు, గర్భిణీల పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలతోపాటు ఇతర ఆరోగ్య పరీక్షలు అందించడానికి ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బియా భాను, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కుట్టు మిషన్ లు పంపిణీ చేసిన ఎర్రబెల్లి

దేవరుప్పుల, ఏప్రిల్ 10 (యదార్థవాది): దేవరుప్పుల మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో ఉచిత కుట్టు శిక్షణ,కుట్టు మిషన్ల పంపిణీ రెండో విడత కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బాగు పడితేనే కుటుంబం గ్రామం రాష్ట్రం దేశం బాగుపడుతుంది. అనాదిగా మహిళలు పడుతున్న బాధలు నా కల్లారా చూసిన అందుకే నేను కుట్టి శిక్షణ కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఐదు కోట్ల పది లక్షల రూపాయలతో ఈ కార్యక్రమాన్ని పాలకుర్తిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొత్తం పదివేల మందికి శిక్షణ ఇవ్వడం నా లక్ష్యం మొదటి విడుదల మూడు వేల మందికి శిక్ష ఇస్తున్నాం ఇప్పుడు 1000 మందికి శిక్షణ పూర్తి అయింది సీఎం కేసీఆర్ ని ఒప్పించి ఒక్క పాలకుర్తి నియోజక వర్గంలో మాత్రమే ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టాం. ఒక్కో గ్రామంలో వందమంది మహిళల శిక్షణ తీసుకోవాలి శిక్షణ పూర్తి అయిన వాళ్లకు ఈ జూలై నుండి వరంగల్ టెక్స్టైల్ పార్క్ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు ఉద్యోగాలకు వెళ్లడం ఇష్టం లేని వాళ్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం ఆర్థికంగా బలంగా ఉంటుందన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మహిళల ఉపాధి కల్పన కోసం మొట్ట మొదటి సారిగా పాలకుర్తిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ మధు మోహన్, డిఆర్డిఓ రాంరెడ్డి, జడ్పిటిసి పల్ల భార్గవి సుందర్ రామిరెడ్డి ఎంపీపీ బసవ సావిత్రి మల్లేష్, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, దేవరుప్పుల మండల మహిళా అధ్యక్షురాలు అన్నారపు స్వరూప, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, మహిళా సంఘాల నాయకురాల్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ అధ్యక్షులుగా వీరభద్రరాజు

చురుగ్గా పనిచేస్తున్న వారికి చోటు

కురవి, ఏప్రిల్ 10 (యదార్థవాది): నారాయణపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా అల్లూరి వీరభద్ర రాజును నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు తోట లాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్నకల్ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు రెడ్యా ఆదేశాల మేరకు ఎన్నిక ప్రకటించినట్లు ఆయన తెలిపారు. మండల టిఆర్ఎస్ పార్టీ కోసం చురుగ్గా పనిచేస్తున్న అల్లూరి వీరభద్ర రాజు సేవలను గుర్తించి అలాగే తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనందున ఆయనకు అవకాశం కల్పించినట్లుగా తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన మండల నాయకులు పిచ్చిరెడ్డి, తోటలాలయ్య, గుగులోతు రవి నాయక్, అల్లూరి పట్టాభిరామరాజు లతో పాటు శాసనసభ్యులు రెడ్యా నాయక్ కు ఈ సందర్భంగా వీరభద్ర రాజు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికలో స్థానిక సర్పంచ్ విజయ వాసు రాజు, ఉప సర్పంచ్ ధారావత్ భాస్కర్ నాయక్, స్థానిక ఎంపీటీసీ హర్ణుక్ నాయక్, వంగూరి భద్రయ్య, ధారావత రుప్ సింగ్, భూక్య భాస్కర్ నాయక్, నరేష్, అల్లూరి రామరాజు, కత్తుల వెంకన్న, వెంకటయ్య, భానోద్ వీరన్న, అల్లూరి రవిరాజు, రాములు, భూక్య కిషన్, పిట్టల నారాయణ, పిట్టల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వారపు సంతలో టిడిపి భోజనాలు

పాకాల, ఏప్రిల్ 10 (యదార్థవాది) తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం వారపు సంతలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఉచిత భోజనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చు రైతులకు, వ్యాపారస్తులకు, వినియోగదారులకు టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి పులివర్తి నాని ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వారపు సంతలో ఉచిత భోజనాలు పంపిణీ చేశారు. ఉచిత భోజనాలు నిర్వహించడం పట్ల పలువురు రైతులు,వ్యాపారస్తులు వినియోగదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంజీఆర్ సమక్షంలో టిడిపిలో చేరికలు

పాతపట్నం, ఏప్రిల్ 10 (యదార్థవాది) పాతపట్నం నియోజవర్గం కొత్తూరు మండలం ఆకుల తంపర గ్రామానికి చెందిన సుమారు 200 కుటుంబాలు ఎంజీఆర్ ఆధ్వర్యంలో సోమవారం టిడిపి లో చేరినారు. ఎం.జీ.ఆర్ కు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఎంజీఆర్ కె టిక్కెట్ కేటాయిస్తే మేమందరం సైనికుల్లా పనిచేసి తిరిగిలేని మెజార్టీతో గెలిపిస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంజీఆర్ మాట్లాడుతూ నియోజవర్గంలో మూడుసార్లు ఓటమి పాలైన పార్టీని బలోపేతం చేసి పనుపు జెండా ఎగరవేయడమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో ఆకుల తంపర గ్రామస్తులు నాకు ఘన స్వాగతం పలికి సంపూర్ణ మద్దతు తెలిపినందుకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి కష్టసుఖాల్లో ఎల్లవేళలా తోడు ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బెవర బాలనాయుడు,పంగ ధర్మారావు, అరిసిల లక్ష్మీనారాయణ, ఇంటిఎరుకుల సురేష్, కురువరపు బాబురావు, గౌతు ఆదినారాయణ, గజినీ శంకర్,నిమ్మాడ లచ్చమయ్య,ముంగి కాళిదాసు, నిమ్మడ చిన్నవాడు,బంటుపిల్లి సింహాచలం,ఆరుబోలు దశరథ, వాలిపల్లి వెంకటరమణ,కోడూరు రామారావు,బిల్లింగి భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంజీఆర్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడాకారిణి.. రూపాదేవికి ఘన సన్మానం

ఎచ్చెర్ల, ఏప్రిల్ 10(యదార్థ వాది) ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ స్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొని బంగారు,వెండి పతకాలు పొందిన జి.సిగడాం మండలం సంతవురిటి గ్రామానికి చెందిన పడాల రూపాదేవికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్ కుమార్ ఘనంగా సత్కరించారు. రణస్థలం మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చాలా సామాన్యమైన కుటుంబం అందులోనూ దివ్యాంగత్వం ఇలాంటి పరిస్థితుల్లో ఆటలువైపు దృష్టి సారించడం దాదాపు అసాధ్యం అని అన్నారు.కానీ రూపాదేవి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించిందని అన్నారు. గత నెల 23,26 తేదీల్లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో నిర్వహించిన 5వ జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొని ఒక బంగారు రెండు వెండి పథకాలను సాధించింది. ఇప్పుడు అంతర్జాతీయ పోటీలకు సిద్ధమవుతుంది.దీనిలో భాగంగా ఈమెను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఘన సత్కారం చేసి,కొంత నగదును ఆమెకు అందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు తమ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.అంతర్జాతీయ పోటీల్లో విజయం సాధించి మన దేశానికి,రాష్ట్రానికి,మన నియోజకవర్గానికి, మన గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంతవురిటి పంచాయతీ సర్పంచ్ బుదారి లక్ష్మణరావు,నాయకులు గంట్యాడ సత్యం,కొణతాల లక్ష్మణరెడ్డి,వారధి నాగరాజు,వారధి లక్ష్మణ,కలిశెట్టి సూర్యనారాయణ,నల్లపాత్రుని సత్యనారాయణ,చిలక శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావ్ ఆదేశాల మేరకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడమైనదని కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి చిన్నంబావి మండలాన్ని ఏమి అభివృద్ధి చేశాడని నేడు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన జీవో కాపీలను చూయిస్తూ అందులో ఎన్ని అమలు పరచారో తెలియచేయాలని,98జీవో ఉద్యోగాలు ఎటు పోయాయి అని,ఎమ్మెల్యేగా గెలిచిన ఆరు నెలల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఇప్పుడు ఎలా మర్చిపోయారని,ఖచ్చితంగా 98 జీవో అవార్డ్ కాపీ ఉన్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నమారూర్ లిఫ్ట్ వద్ద నాణ్యమైన మోటార్లు బిగించి పది సంవత్సరాలు ఏకధాటిగా చివరి ఆయకట్టు రైతులకు నీరు అందించారని,కానీ ఇప్పుడు తక్కువ సామర్థ్యం గల మోటార్లను బిగించి రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందివ్వలేక పోతున్నారన్నారు.అదే విధంగా సింగోటం గోపాలదీన్నే లింక్ కెనాల్ రిజర్వాయర్‌కి శంకుస్థాపన చేసి ఏళ్ళు గడుస్తున్నా పనులు మాత్రం ముందుకు సాగట్లేదని, ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్స్‌కు కూడా నిధులు మంజూరు అయినా ఇంతవరకు ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. చిన్నంబావి నుండి వెలటూర్ వరకు డబల్ రోడ్ పనులు ఎంత వరకు వచ్చాయని ఇలా అభివృద్ధి పనులను నల్లేరు మీద నడకలా సాగిస్తూ ఆత్మీయ సమ్మేళనం ఎలా నిర్వహిస్తారని,ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, మండలాన్ని అభివృద్ధి చేయాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున సమస్యలపై ఉద్యమిస్తామని చంద్ర శేఖర్ యాదవ్ పేర్కొన్నారు.కార్యక్రమంలో చిన్నంబావి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు నంది పుల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి,కొప్పునూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మోహన్ రెడ్డి, వెంకటస్వామి, మల్లయ్య ,బాలాగౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాకాలలో టిడిపి నాయకులు ధర్నా

మోటార్లకు మీటర్లు బిగిస్తే రైతుల మెడకు ఉరితాడే

పాకాల మండల టిడిపి నాయకులు

చంద్రగిరిం, ఏప్రిల్ 10 (యదార్థవాది): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సోమవారం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ప్రజలపై పెంచిన విద్యుత్ చార్జీల భారంపై ధర్నా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ధర్నా చేయాలని పిలుపునిచ్చారు.అదే విధంగా టీడీపీ చంద్రగిరి నియోజకవర్గ నించార్జ్ పులివర్తి నాని సూచనలు మేరకు పాకాల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాగరాజు నాయుడు,కార్యదర్శి ఫల్గుణ కుమార్,పాకాల మండల టిడిపి నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార ప్రభుత్వం ప్రజలపై నాలుగు సార్లు విద్యుత్ పెంచి,57 వేల కోట్లు విద్యుత్ భారం మోపారని అన్నారు.రైతుల విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించకూడదని,అలా చేస్తే రైతుల మెడలకు ఉరితాడు బిగించుకునే పరిస్థితి వస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో టిడిపి పాకాల మండల మాజీ అధ్యక్షుడు వెంకటేష్ బాబు,రావెళ్ల మోహన్,ఈశ్వర్ చౌదరి డి.మోహన్,సావిత్రి,చాముండేశ్వరి,అనంతనేని బాలాజీ,బుజ్జి బుల్లి,చిన్నబ్బు నాయుడు కిరణ్,వి.వి.చౌదరి చలపతి,గౌతమి రమేష్,బాబు,ఇలియాజ్, డేవిడ్ సురేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రం ప్రారంభం

తూప్రాన్, ఏప్రిల్ 10 (యదార్థవాది) తూప్రాన్ మున్సిపల్ లోని 16వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనూహ్య రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగును పట్టణ ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కంటిచూపుతో బాధపడుతున్న వారు ఏవైనా లోపాలు ఉంటే సరి చేసుకోవాలని, కంటి అద్దాలు తీసుకోవాలని అదేవిధంగా మున్సిపల్లోని వివిధ వార్డుల్లో కంటి వెలుగు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు మి సోమవారం 16 వ. వార్డులో వైద్యులచే ఏర్పాటు చేశామని మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ పేర్కొన్నారు.వార్డ్ కౌన్సిలర్ నారాయణ గుప్తా మాట్లాడుతూ వార్డులోని వృద్ధులు, మధ్య వయసుగల వారు, కంటిచూపుతో బాధపడుతున్న అందరూ ఈ కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని వారికి ఉన్న కంటిచూపు సమస్యలను తీర్చుకోవాలని మన ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగును నిర్వహించి రాష్ట్ర ప్రజల అందత్వాన్ని నివారించుకోవాలన్న సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, నాయకులు కుమ్మరి రఘుపతి, సత్య లింగం, మామిళ్ళ కృష్ణ, బజారు చక్రవర్తి, ఉప్పల నారాయణగుప్తా నర్సింలు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో డయల్ యువర్ మేయర్

- డయల్ యువర్ మేయర్ కు 14, స్పందనకు 71 ఆర్జీలు
- అధికారుల డుమ్మాపై మేయర్ ఆగ్రహం

విశాఖపట్నం, ఏప్రిల్ 10 (యదార్థవాది) డయల్ యువర్ మేయర్ కు 14, స్పందనకు 71 ఆర్జీలు వచ్చాయని నగర మేయర్ గోలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో డయల్ యువర్ మేయర్, స్పందన కార్యక్రమాలలో జివిఎంసి కమిషనర్ పి రాజాబాబుతో కలసి పాల్గొన్నారు. ఆ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "డయల్ యువర్ మేయర్" కార్యక్రమం 14 ఆర్జీలు వచ్చాయని, వాటిలో విభాగాల వారీగా ఇంజినీరింగ్‌కు 7,టౌన్ ప్లానింగ్‌కు 3, డిసి(రెవెన్యూ)కు 3, చీఫ్ వెటరినరీ ఆఫీసర్ కు 1 వచ్చాయి. అలాగే "స్పందన"లో మొత్తం 71 ఫిర్యాదులు వచ్చాయని వాటిలో ఒకటవ జోన్ కు 2, రెండవ జోన్ కు 8, మూడువ జోన్ కు 18, నాల్గవ జోన్ కు 3, ఐదవ జోన్ కు 13, ఆరువ జోనుకు 8,ఎనిమిదివ జోన్‌కు 7,జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 12 ఫిర్యాదులు, మొత్తము 71 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన , అక్కౌంట్స్ కు 2, రెవెన్యూ నకు 9, ప్రజారోగ్యానికి 2, టౌన్ ప్లానింగ్ కు 35, ఇంజినీరింగ్ కు 17, హార్టికల్చర్ కు 3, యుసిడికి 3 ఫిర్యాదులు వచ్చాయి. వీటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని తెలిపారు, ఆ ఆర్జీలపై అలసత్వం వహించిన అధికారిపై చర్యలు తీసుకునేందుకు ఉపేక్షించేది లేదని, "స్పందన" కార్యక్రమం కొంత మంది అధికారులు రానందున వారి నుండి వివరణ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్జీ దారు పెట్టుకున్న దరఖాస్తునకు సరైన విచారణ జరగకుండా పరిష్కరించి నట్లు నమోదు అవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇకపై నేరుగా ఆర్జీదారుని పెట్టుకున్న వివరాలు ఉన్న జోనులకు వెళ్లి స్వయంగా పరిశీలిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు వై. శ్రీనివాస రావు, ఎస్ ఎస్ వర్మ, ప్రధాన ఇంజినీరు రవి కృష్ణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ బి.సురేష్ కుమార్, డిసి(రెవెన్యూ) ఫణిరాం, సెక్రటరీ పి. నల్లనయ్య, ఎఫ్.ఎ %ఎ% ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, అసిస్టంట్ ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్, డిఎఫ్ఓ, డిసిపిలు, ఎసిపిలు, పర్యవేక్షక ఇంజినీర్లు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కోటగిరి, ఏప్రిల్ 10 (యదార్థవాది): కోటగిరి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మద్దతు తెలుపుతూ ఉపాధి హామీ కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని. తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ. వ్యవసాయ కార్మికులకు కోసం సమర్గ సంక్షమ చట్టం చేయాలని వరి కోతలు ప్రారంభం కావడంతో వడ్ల కుప్పలు రోడ్డుపై ఉండడంతో అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు నల్లగంగాధర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు రోజువారిగా 600 రూపాయలు పెంచాలి సంవత్సరానికి పని దినాలు 200 రోజులు కల్పించాలి కూలీలకు పెండింగ్ ఉన్న ఉపాధి బిల్లును వెంటనే చెల్లించాలి ఉపాధి కూలీలకు టెంట్లు నీటి సౌకర్యం మెడికల్ కిట్టు కల్పించాలి 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి ఉపాధి హామీ పథకాన్ని మున్సిపాలిలో అమలు చేయాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక నాయకులు గంపల హనుమల్లు జి గంగారం డి సాయిలు జి.లక్ష్మి అంజవ్వ గైని రాములు సైదులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి రంజాన్ కానుకల పంపిణీ

మల్కాజిగిరి, ఏప్రిల్ 10 (యదార్థవాది) మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని కస్టూర్బా నగర్ కమ్యూనిటీ హాల్ లో ముస్లిం సోదరులకు సోమవారం డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ రంజాన్ గిఫ్ట్ ప్యాక్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు అహ్మద్, గౌస్, గఫుర్, మహిళా అధ్యక్షురాలు పల్లె విజయకుమారి, ఉమా, నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని ఎన్ఎండిసి కాలని నుండి తాళ్ల బస్తి వరకు 20 లక్షలతో కోన సాగుతున్న రోడ్డు వెడల్పు పనులను కార్పొరేటర్ అధికారులతో కలిసి పరిశీలించారు. రోడ్డు మధ్యలో ఉన్నా ఎలక్ట్రిక్ పోల్స్ ప్రక్కకు షిఫ్ట్ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్,వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్ స్ట్రీట్ లైట్ ఏఈ వెంకటేష్, నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఇబ్బందులు లేకుండా చూడండి

జలమండలి ఎండికి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ కక్కిరేణి

హబ్సిగూడ, ఏప్రిల్ 10 (యదార్థవాది) : హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్, బిజెపి ఫ్లోర్ సెక్రెటరీ కక్కిరేణి చేతన హరీష్ సోమవారం జలమండలి ఎండి దాన కిషోర్ ను కలిసి డివిజన్ లో ఉన్న పెండింగ్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా సాయి చిత్ర నగర్ యూజీడి అవుట్ లైట్ పనులు, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని డివిజన్ లోని పాడైపోయిన బోర్వెల్‌ని రిపేరు చేయించవలసిందిగా, డివిజన్ లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని త్వరలోనే పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని ప్రజలకు ఇబ్బందిగా లేకుండా డ్రైనేజీ వ్యవస్థను మంచినీటి వ్యవస్థను మెరుగుపరచాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎండి సానుకూలంగా స్పందించి పనులు త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

దేశంలోనే ఎత్తైన అంబేద్కర్ విగ్రహం

మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శేఖర్ మాస

ఉప్పల్, ఏప్రిల్ 10 (యదార్థవాది): తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబెద్కర్ నామకరణం చేయడంతో పాటు దేశంలోనే ఎత్తయిన అంబెద్కర్ విగ్రహాన్ని నిర్మించి రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబెద్కర్ స్ఫూర్తిని ప్రపంచానికి చాటుతున్న సీఎం కేసీఆర్‌కు జాతీయ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శేఖర్ మాస ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాస మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో సీఎం కేసీఆర్ నిమగ్నం అవుతూ దళిత బంధు పథకాన్ని అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా దళితుల అభ్యున్నతి కోసం మరో పథకాన్ని త్వరలో ప్రవేశపెడతారని ఆయన వెల్లడించారు.

ప్రతి ఇంటికి జగనన్న సంక్షేమం

తిరుపతి మున్సిపల్ మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి, ఏప్రిల్ 10 (యదార్థవాది): తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 27డివిజన్ మల్లయ్య గుంటకట్టలో సోమవారం ఉదయం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ డాక్టర్ శిరీష మేయర్ డాక్టర్ శిరీష స్వయంగా వార్డులోని ఇళ్లను సందర్శించి వారితో కాసేపు మాట్లాడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ,ఆ సంక్షేమ పథకాలు వారి కుటుంబానికి ఏవేవి వస్తున్నాయో కనుక్కుంటు ఈసారి కూడా మన జగనన్నకు మీ సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. అనంతరం వారి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్ ను అతికించి ముందుకు సాగారు మేయర్. మీడియాతో మేయర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మీకు అందుతుంది, లేదు అడిగి తెలుసుకుంటున్నామని, ప్రతి కుటుంబం లబ్ధి పొందుతున్నామని 2024లో కూడా జగనన్నే ముఖ్యమంత్రి అవుతారని ప్రతి కుటుంబం తెలియ జేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డులోని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు భరణి యాదవ్, తులసి, సురేష్, రమేష్, గీతా యాదవ్,వెంకట మున, హేమలత, కార్యకర్తలు,వార్డు కన్వీనర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి లో కంటి వెలుగు ప్రారంభం.

ఎడపల్లి, ఏప్రిల్ 10 (యదార్థవాది): ఎడపల్లి మండలములోని వడ్డేపల్లి గ్రామంలో సోమవారం నాడు ఎంపీపీ కె శ్రీనివాస్ మరియు వడ్డేపల్లి సర్పంచ్ కూరెళ్ల శ్రీధర్ కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరంలో ఉచితంగా పరీక్షలు చేసుకోవాలని వారు సూచించారు. వారి వెంట ఆధార్ కార్డు తీసుకుని రావాలని కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేసుకోవాలని,పరీక్షలు చేయించుకున్న వారికి ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు ఇన్చార్జ్ డాక్టర్ రాజ్ కుమార్, హెచ్ ఇఓ రాములు, ఆస్తమాలజిస్ట్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బంగారం పట్టివేత

ఏలూరు ఏప్రిల్ 10 (యదార్థవాది) ఏలూరు విదేశాల నుంచి అక్రమంగా బంగారం తీసుకొచ్చి అధికారులకు దొరికిపోతున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా అలాంటి ఘటనే ఏలూరు సమీపంలో జరిగింది. శనివారం తెల్లవారు జామున చెన్నై నుంచి తణుకు ఓ ప్రైవేటు బస్సు వెళ్తోంది. అయితే ఏలూరు సమీపంలో కలపరు టోల్ ప్లాజా వద్ద కాకినాడ కస్టమ్స్ డివిజన్ అధికారులు ఆ బస్సును ఆపి అందర్ని, అలాగే వారి సామన్లను తనిఖీలు చేశారు. అయితే ఓ వ్యక్తి వద్ద దాదాపు రూ.1.07 కోట్ల విలువైన 1784.5 గ్రాముల బంగారం దొరికింది. దీన్ని విదేశాల నుంచి అక్రమంగా తీసుకొచ్చిన బంగారంగా అధికారులు గుర్తించారు. కస్టమ్స్ చట్టం ప్రకారం నిందితుడిపై కేసు నమోదు చేసుకుని అరెస్టు చేశారు. అనంతరం విశాఖపట్నంలోని ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టులో నిందితుడ్ని ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించారు.

ముస్లింలకు కానుకలు

గుత్తి ఏప్రిల్ 10 (యదార్థవాది) గుత్తి పట్టణంలోని ఆరవ వార్డు నందు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలు రుకీయ బేగం ఏర్పాటుచేసిన రంజాన్ తోఫా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ముస్లింలకు రంజాన్ తోఫా కానుకను అందించిన గుంతకల్ శాసనసభ్యులు వెంకటరామిరెడ్డి . ఈ కార్యక్రమంలో గుత్తి మున్సిపల్ చైర్మన్ వన్నూరు గుత్తి మున్సిపల్ కమిషనర్ , పట్టణ కన్వీనర్ పీరా, గుత్తి పట్టణ కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే

ఎచ్చెర్ల ఏప్రిల్ 10 (యదార్థవాది) ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం పాతర్లపల్లి గ్రామంలో యూనియన్ బ్యాంక్ నూతన భవనాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి లంకలపల్లి ప్రసాద్,రణస్థలం మండలం జడ్పీటీసీ సభ్యులు టొంపల సీతారాం,జే.సి.యస్ ఇంచార్జి చిల్ల వెంకట రెడ్డి,పాతర్లపల్లి పంచాయతీ సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ,నాయకులు మహంతి అయ్య,ముఠా మేస్త్రీ,యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ విశాఖపట్నం శివ వరప్రసాద్,రీజనల్ హెడ్ గురునాథరావు,పాతర్లపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ శరత్ చంద్ర,తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

చిన్నంబావి ఏప్రిల్ 10 (యదార్థవాది) వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని వెలుగొండ గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి వ్యక్తి మరణించడం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామానికి చెందిన పసుల కురుమయ్య (43) ఆదివారం రాత్రి చిన్నంబావి మండలంలోని వెలుగొండ గ్రామానికి పని నిమ్మితం వెళ్లి తిరిగి వస్తుండగా వెలుగొండ గ్రామ సమీపంలో మియ్యాపూర్ తాండ క్రాస్ రోడ్డు వద్ద అదుపుతప్పి క్రిందపడి మరణించడం జరిగింది.హెల్మెట్ ఉన్నా బలంగా గాయాలు తగలడంతో అక్కడికక్కడే మరణించడంతో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు.మృతుడికి భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

రామంతపూర్ లో బొడ్రాయి పూజలు

రామంతపూర్ ఏప్రిల్ 10 (యదార్థవాది) రామంతాపూర్ బొడ్రాయి వార్షికోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం ఏ -బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.రామంతాపూర్ గ్రామ పెద్దలు బొడ్రాయి కమిటీ సభ్యులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సుర్వి మురళి గౌడ్ సర్వ బాబు యాదవ్ తౌఫిక్ ముత్కూరి దయాకర్ రెడ్డి సర్వ సత్తయ్య యాదవ్ రేవు సర్పింహా కురుమ వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఆకారపు అరుణ్ లింగంపల్లి రామకృష్ణ ముత్యాల బాబు ముత్యాల జంగయ్య ముత్యాల లక్ష్మణ్ బొడ్డుపల్లి ఆనంద్ సీమకండ్ల జంగయ్య,సతీష్ గౌడ్ వల్ల జంగయ్య వల్ల బాబు రావు ,రామ్ ,సందీప్ సాయి యాదవ్ వంశీ యాదవ్ ,భాస్కర్ ,శంకర్ ,తలారి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విలువైనదని రాష్ట్ర ప్రభుత్వం పంచిన విద్యుత్ చార్జీలు, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపుపై సోమవారం బాపులపాడు మండలం తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ 11 కే.వీ సబ్ స్టేషన్ దగ్గర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రైతు నేతలు నిరసన వ్యక్తం చేసిన అనంతరం ఇదే విషయం మీద హనుమాన్ జంక్షన్ సిపిడిసిఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ. శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల తెలుగు యువత అధికార ప్రతినిధి గండేపూడి నితీష్ కుమార్, కోమర్తి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

డిబిఎఫ్ మహాసభల సన్నాహక సమావేశం

డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

హన్మకొండ ఏప్రిల్ 10 (యదార్థవాది) దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను జూన్ 3,4 తేదీ లలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. సోమవారం హరిత కాకతీయ లో డిబిఎఫ్ రాష్ట్ర మహాసభల సన్నహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శంకర్ మాట్లాడుతూ మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గత రెండు సంవత్సరాలుగా డిబిఎఫ్ చేపట్టిన కార్యక్రమాలను సమీక్ష చేసుకొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకుంటామని తెలిపారు. డిబిఎఫ్ లక్ష్యాలైన మానవ గౌరవం, సామాజిక న్యాయం, సామాజిక ప్రజాస్వామ్యం, రాజ్యాధికారం లను గ్రామ గ్రామ ప్రచారం చేసి దళిత బహుజనులను చైతన్యం చేయాలని పిలుపు నిచ్చారు.డిబిఎఫ్ సభ్యత్వం,గ్రామ గ్రామాన జెండాలు ఎగరవేయడం,గ్రామ సమావేశాలు మండల,జిల్లా మహాసభలను జరిపి కమిటిల ను నిర్మాణం చేయాలని కోరారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న దళిత బంధు తదితర పథకాలు ప్రజలకు అదేవిధంగా ప్రయత్నం చేయాలన్నారు. దళితుల పై జరుగుతున్న దాడులను ,రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనలను ప్రతిఘటించాలన్నారు. రాష్ట్ర మహాసభల ఆహ్వాన కమిటిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అధ్యక్షతన వహించగా కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్,కార్యదర్శి ,పులికల్పన జాతీయ మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నే బాబురావు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, మహానీయుల జయంతోత్సవాల చైర్మన్ పుట్ట రవి,ఎల్ఎచ్ పి యస్ రాష్ట్ర అధ్యక్షులు పొరిక ఈశ్వర్ సింగ్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల సందీప్, కార్యదర్శి సింగారపు రవి ప్రసాద్,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బూజుగుండ్ల శ్రీనివాస్, దొమ్మాటి ప్రవీణ్ కుమార్,దళిత్ జస్టిస్ ఫొరం కన్వీనర్ కొమ్ముల బాబు, ఎస్సీ, ఎస్టీ రైల్వే జెఎసి నాయకులు కొండ్ల సర్సింగరావు, మాల మహానాడు రాష్ట్ర వర్కంగ్ ప్రెసిడెంట్ బండి ఆశోక్,బియస్ఐ నాయకులు కొంగర జగన్,గొసంగి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు చుంచు మల్లయ్య, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్,నాయకులు పసుల దాసు,కొమ్ముల కరుణాకర్, బొర్ర సంపూర్ణ ,మేకల అనిత,మాల మహానాడు గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అంకేశ్వరపు రాంచందర్ రావ్, ఆర్పిఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య, కాకతీయ యూనివర్సిటీ జాక్ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి చుంచు సరేష్ రాజు,కృష్ణ,వెంకటయ్య,కదిరే కుమారస్వామి, పాల్గొన్నారు.

ప్రాణం ఉన్నంతవరకూ పార్టీ మారను

మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ రావు

విశాఖపట్నం ఏప్రిల్ 10 (యదార్థవాది) ఆయన మీద ప్రతిపక్షాల చూపు పడింది. అంతే బదనాం చేస్తున్నారు. దానికి కారణం ఆయన ఎన్నికల ముందు టీడీపీ నుంచి వైసీపీలోకి మారారు. ఆయనే విశాఖ జిల్లాకు చెందిన మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు. భీమిలీ నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న అవంతి శ్రీనివాసరావు మూడేళ్ళ పాటు మంత్రిగా పనిచేశారు. ఆరు నెలల క్రితం వరకూ ఆయన విశాఖ జిల్లా వైసీపీ ప్రెసిడెంట్ గా ఉన్నారు. భీమిలీలో పార్టీని పటిష్టం చేసే క్రమంలో ఆయన బాధ్యతల భారం తొలగించారు. అవంతి శ్రీనివాసరావు మీద గత కొద్ది రోజులుగా పార్టీ మార్పు ప్రచారం సాగుతోంది. దీంతో అన్నీ విని చూస్తూ వచ్చిన మాజీ మంత్రిలో అసహం కట్టలు తెంచు కున్నట్లుంది. నేను పార్టీ మారడం లేదని గట్టిగా మీడియా ఎదుటనే చెప్పారు. నేను టీడీపీలోకి వెళ్తున్నానని అనకాపల్లి నుంచి ఎంపీగా పోటీ చేస్తున్నాను అన్నది పూర్తిగా నిరాధారమైన ప్రచారం అని కొట్టిపారేశారు. నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకూ నేను రాజకీయాల్లో ఉన్నంతవరకూ వైసీపీలోనే ఉంటానని అవంతి బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ గెలిచేది వైఎస్ జగన్ అని ప్రతిపక్షాలకు ఏపీలో పుట్టగతులు ఉండవని ఆయన జోస్యం చెప్పారు. ప్రతిపక్షాలు మైండ్ గేమ్ ఆడుతూ తాను పార్టీ మారుతున్నట్లుగా తప్పుడు ఆరోపణలు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. అవంతి శ్రీనివాసరావు పార్టీ మార్పు మీద ఇంతటితో ప్రచారం ఆగుతుందా లేక అలాగే కొనసాగుతుందా అన్నది చూడాలి. అవంతి సైలెంట్ గా తన పని తాను చేసుకుని పోవడం, హడావుడి లేకుండా ఉండడం వల్లనే ఈ ప్రచారం సాగుతోంద అంటున్నారు.

అంబలి కేంద్రం ప్రారంభించిన కలెక్టర్

మహబూబ్ నగర్ ఏప్రిల్ 10 (యదార్థవాది) సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో జిల్లా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలి కేంద్రాన్నిజిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ సముదాయంలో అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు, అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు, సిబ్బందికి వేసవిలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యంగా ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే ఫిర్యాదు దారులకు అంబలి కేంద్రం ద్వారా దాహార్తిని తీర్చడం సంతోషించతగ్గ విషయమని అన్నారు. ఇందుకుగాను కృషిచేసిన నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నరేందర్ ను ఆయన అభినందించారు . ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ ఓ శంకర్,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.నరేందర్ సెక్రటరీ రామకృష్ణ తాలూకా ప్రెసిడెంట్ నరేష్ అక్రమ్, నరసింహ రియాజ్ రఘు ,రాజశేఖర్ వెంకట్ రాములు కాశన్న రామకృష్ణ ,బాలరాజ్ ,శ్రీను, సునీత, శారద తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో ఎచ్చెర్ల సమస్యల ఏకరువు

కలెక్టరుకు వినతిపత్రం అందజేసిన కలిశెట్టి

శ్రీకాకుళం ఏప్రిల్ 10 (యదార్థవాది) శ్రీకాకుళం జిల్లా కలెక్టరు కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి హాజరై ఎచ్చెర్ల నియోజకవర్గం లోని పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఎచ్చెర్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి. సిగడాం మండలం సంతువురిటి గ్రామానికి చెందిన రూప. పాఠా బ్యాడ్మింటన్ క్రీడల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి అంతర్జాతీయ క్రీడలకు సెలెక్ట్ అయిందని, రూప కుటుంబ నేపథ్యం ఆర్థికంగా బలమైనది కాదు కాబట్టి ప్రభుత్వం రూపకు అండగా ఉండాలని,క్రీడలలో తన ప్రతిభా,పాఠవాలను ప్రోత్సహించాలని తెలియజేసారు. ఇప్పుడు చేపల వేట నిషేధ సమయం కావున ఈ వేట నిషేధ సమయమైన మూడు నెలలలో ప్రతి ఒక్కరికీ ఇస్తున్న10 వేలకు రూపాయలను 30 వేలకు చేయాలని కోరారు. అదే విధంగా బోట్లు లేని మత్యకార కుటుంబాలకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని కోరారు.ఎచ్చెర్ల నియోజకవర్గానికి సంబంధించిన క్రాంటీ షాపుల్లో పని చేస్తున్న వారికి ఇద్దరు ష్యురిటీ ఇవ్వాలని,లేదంటే ఉద్యోగం తీసేస్తామని అంటున్నారని వారు పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ కార్యాలయం దృష్టికి తీసుకెళ్లారు. కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రానికి భూములు ఇచ్చినప్పటికీ, వారికి వేరొక నివాస సదుపాయం కల్పించేవరకు అయినా ఆ గ్రామాలకు మంచినీరు, కరెంట్,రోడ్ల వంటి కనీస సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశామని,తప్పకుండా ఆ గ్రామాల ప్రజల కనీస అవసరాలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని విజ్ఞప్తి చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎక్కడా త్రాగునీటి సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలిశెట్టి అప్పలనాయుడు కోరారు.

రెండు లక్షల బంగారం చోరీ

కారేపల్లి ఏప్రిల్ 10 (యదార్థవాది) కారేపల్లి మండల కేంద్రంలోని వెంకట సాయి నగర్ లో గల ఇంట్లో బంగారం చోరీ జరిగిన సంఘటన చోటుచేసుకుంది. కారేపల్లి పోలీసుల తెలిపిన కథనం ప్రకారం మండల పరిధిలోని వెంకట సాయి నగర్ లో తాళం వేసిన ఇంటిలో చోరి జరిగి ఆరు తులాల బంగరం చోరీకి గురైంది. వెంకట సాయి నగర్ లో నివాసముండే రైల్వే ఉద్యోగి బంక శాంతకుమార్ తన కుటుంబముతో శనివారం దోర్నకల్ వెళ్లి సోమవారం తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు పగలగొట్టి ఉండడం ఇంట్లో ఉన్న బీరువా తెరచి ఉండటంతో అనుమానంతో చుడగా బీరువాలో దాచి ఉంచిన బంగారం చోరికి గురైనదని వెంటనే కారేపల్లి పోలీసులకు సమాచారమివ్వగా సంఘటనా స్థలాన్ని కారేపల్లి ఎస్ఐ పి. రామరావు, సింగరేణి రూరల్ సిఐ సునె వెంకటేశ్వర్లు, క్లూస్ టీం, సిసిఎస్ సిబ్బంది పరిశీలించారు. చోరీకి పాల్పడ్డ బంగారం సుమారు ఆరు తులాలు వాటి విలువ రెండు లక్షల నలబ్బే వేలు ఉంటుందని,దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

రంజాన్ తోఫాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

రాజేంద్రనగర్ ఎప్రిల్ 10 (యదార్థవాది) రాజేంద్రనగర్ నియోజకవర్గ పేద ముస్లింలకు రంజాన్ సందర్భంగా బట్టలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం పవిత్ర రంజాన్ మాసంలో పేద ముస్లిం ప్రజలకు రంజాన్ కానుకగా బట్టలు పంపిణీ చేస్తుందని ఈ కోవలోనే రాజేంద్రనగర్ డివిజన్ లలోని పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ బట్టలు అందజేయడం జరుగుతుంది ఎమ్మెల్యే అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర మాసంలో పేద ముస్లిం కుటుంబాలకు సహాయం చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రంజాన్ మాసంలో పేద ముస్లింలకు రంజాన్ కానుకలు అందిస్తోందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన ముస్లింలకు రంజాన్ కానుకల రూపంలో దుస్తులు ఇతర నిత్యావసరాలు అందిస్తుందని వెల్లడించారు.కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన డివిజన్ అధ్యక్షుడు పోరేడ్డి ధర్మరెడ్డి ప్రేమ్ గౌడ్ నయిమ్ మూర్తజా అలీ ముజామిల్ గౌస్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్రీడా సామాగ్రిని పంపిణీ

రామంతపూర్, ఏప్రిల్ 10 (యదార్థవాది) ప్రతి సంవత్సరము వేసవి సెలవులు రావడంతో పిల్లలకు వ్యాయామం కోసం జిహెచ్ఎంసి నుండి క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుంది. దానిలో భాగంగా ఈ సంవత్సరం కూడా యధావిధిగా జిహెచ్ఎంసి పంపించిన క్రీడా సామాగ్రిని రామంతాపూర్ డివిజన్ లోని పలు కాలనీల యువకులకు, పెద్దలకు, పిల్లలకు ప్రతి ఒక్కరికి క్రికెట్ కిట్స్, వాలీబాల్, చెస్ బోర్డ్స్, షాట్ పుట్ బాల్, టెన్నిస్ కిట్స్, హాకీ కిట్స్, కిక్ బ్యాగ్స్, షేటిల్ కిట్స్, యోగ మ్యాట్స్ తదితర క్రీడా సామాగ్రిని సోమవారం రామంతపూర్ వార్డు కార్యాలయంలో ఉప్పల్ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి తో కలిసి రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్. నాగేందర్, డి ఈ నాగమణి,ఏ ఈ శ్వేత, బిఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్ బిజెపి నాయకులు రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్రావు, తాళ్ల బాలకృష్ణ, సంకూరీ కుమారస్వామి, పూలుగొండ నారాయణ దాసు, కందకట్ల దయానంద రెడ్డి, తాళ్ల బాలకృష్ణ, అల్లాడి నిరంజన్ గౌడ్, పలుగుల అంజయ్య పటేల్, పెర్రీ శ్రీనివాస్, దామోదర కామేష్, నాసు సతీష్ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశ్వభారతి మ్యాక్ క్రేడిట్ సొసైటి లిమిటెడ్, తెలుగు భాష చైతన్య సమితి వారి ఆధర్యంలో విర్వహించిన శోభకృత నామ సంవత్సర రాష్ట్ర స్థాయి కవిసమ్మేళనంలో కనుయిత్రి ఎస్.కే అమీనా కలందర్ కి ఘన సన్మానం

హైదరాబాద్.(యదార్థవాది)

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటార్ చెరు, ఏప్రిల్ 10 (యదార్థవాది): గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.పటాన్ చెరు మండలం ఘనాపూర్ గ్రామానికి చెందిన బసిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి తన తండ్రి బసిరెడ్డి బసిరెడ్డి ప్రతాపరెడ్డి జ్ఞాపకార్థం గ్రామ అవసరాల కోసం సొంత నిధులతో ట్రాక్టర్ ను అందజేశారు.సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా గ్రామపంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ గ్రామ అవసరాల కోసం సొంత నిధులు ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కావ్య కాశిరెడ్డి,ఎంపీటీసీ సీనా చంద్రశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గంగపుత్రులపై దాడికి ముంబై నుంచి నిరసన

నిజామాబాద్, ఏప్రిల్ 10 (యదార్థవాది): ఐదేవ జిల్లా నిజామాబాద్ మాచారెడ్డి మండలం తనేయంపేట గ్రామంలోని చేపల చెరువు విషయంలో పర్వతిని గౌడవలో ముదిరాజ్ వర్గం వారు గంగపుత్ర లపై చేసిన దాడికి ముంబై గంగపుత్రులు తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో ఇద్దరికి చేతులు ఇరిగి పోయాయి, 6 మహిళకు తల పగిలిపోయింది, తల్వార్ తో ఒకరి చెవు నరికివేయడం, ఎనిమిది మందికి గాయాలు లాంటి ఆమానుష దాడి జరిగింది. తమ జాతి నిరాయుధులపై కత్తులా రాళ్ళు తాల్వార్లో పకర్బుండి కుట్రతో జరిగిన దాడికి మాళ్ళం చట్టపరంగా చెల్లించక తప్పదని ముంబైకర్షు గర్జిగా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర మత్స్యకారుల శాఖ మాత్యులు తనసిని శ్రీనివాస్ యాదవ్ వెంటనే బాధితులను కల్సి, సత్వరమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కులవృత్తి రీత్యా చెరువుల్లో చేపల వేటపాత్కు తమ గంగపుత్రులదేనని, తమ ప్రజలకు పోలీస్ యంత్రాంగం రక్షణ కల్పించాలని, దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇట్టి ఘటనను ఆదివారం సాయంత్రం ముంబై బాంద్రాలోని క్రైస్ట్ చర్చ్ వద్ద నల్ల బ్యానర్ తో మహారాష్ట్ర గంగపుత్ర (కొళి) వేదిక ఆధ్వర్యంలో నిరసన తెల్పారు. ఇందులో వేదిక ప్రముఖులు నాగుల మల్లేష్ గంగపుత్ర, గుమ్ముల లక్ష్మినారాయణ గంగపుత్ర, కాశానేని చంద్రన్న గంగపుత్ర, కునాలపు లక్ష్మణ్ గంగపుత్ర, కర్లెడ శంకర్ గంగపుత్ర, ఎల్లి రఘునాథ్ పద్మశాలి తదితర్లులు ఉన్నారు.

వికసించిన బ్రహ్మ కమలం

షెడ్ నగర్, ఏప్రిల్ 10 (యదార్థవాది) ఉత్తరాఖండ్ పంది శీతల ప్రాంతాల్లో, హిమాలయాల్లో మాత్రమే వికసించే అరుదైన బ్రహ్మ కమలం పుష్పాలు షెడ్ నగర్ పట్టణంలో వికసించాయి. షెడ్ నగర్ పట్టణంలోని భగీరథ కాలానికి చెందిన మానపాడి ప్రవీన్ కుమార్ ఇంట్లో ఆదివారం రాత్రి 11:45 గంటల సమయంలో ఈ బ్రహ్మ కమలం పుష్పాలు వికసించాయి. బ్రహ్మ కమలాలు వికసించిన ప్రాంతమంతా సువాసన వెదజల్లుతుంది. నాలుగు సంవత్సరాల క్రితం నాటిన బ్రహ్మ కమలం మొక్క ఇప్పటికీ మూడుసార్లు పుష్పాలను వికసించిందని యజమాని ప్రవీన్ కుమార్ తెలిపారు. పరమ పవిత్రమైన బ్రాహ్మకమలం పుష్పాలు వికసించడంతో ఇంటి యజమానితో పాటు కాలనీవాసులు పుష్పాలకు ప్రత్యేక పూజలు చేశారు. హిందూ పురాణాల ప్రకారం వికసించిన బ్రహ్మ కమలంపై విష్ణు బ్రహ్మదేవుడు ఆశీనుడై ఉంటారని వేద పండితులు చెబుతారు. బ్రహ్మ కమలం పుష్పాలు మామూలుగా అయితే హిమాలయాల్లో విరివిగా ఉంటాయని, మన ప్రాంతాల్లో చాలా అరుదుగా ఉన్నాయని బలువురు పేర్కొంటున్నారు. హైందవ పురాణాల్లో ఈ పుష్పానికి చాలా విశిష్టతలు ఉంటాయని, పరమశివుడికి బ్రహ్మ కమలం పుష్పంతో పూజిస్తే కోరుకున్న కోరికలు తీరుతాయని పలుపురు భక్తులు తెలిపారు. సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే వికసించే ఈ అరుదైన పుష్పాలు కొన్ని గంటలు మాత్రమే వికసించి ఉంటాయి. దీంతో వికసించిన బ్రహ్మ కమలం పుష్పాలను చూడానికి చాలా మంది కాలనీవాసులు ప్రవీన్ ఇంటికి తరలి వెళ్లారు.

జూనియర్ అసిస్టెంట్ పై కలెక్టర్ కు ఫిర్యాదు

ధర్మారం, ఏప్రిల్ 10 (యదార్థవాది): దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం ఆధ్వర్యంలో పెద్దపల్లి లేబర్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ రాము పై పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు ఇప్పించడం జరుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.జడివల మండలి లక్ష్మి మరణించగా,తిప్పారపు లక్ష్మి డెలివరీ,సంతోష్‌మ్మ పెళ్లి వీరికి రావలసిన బెనిఫిట్స్ రెండు సంవత్సరాలు అయినా కానీ ఇప్పటివరకు అందలేదు.దీనికి కారణం ఆ బెనిఫిట్స్ పెద్దపల్లి లేబర్ ఆఫీస్‌లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ రాము అడిగిన డబ్బులు ఇవ్వనందున వచ్చే బెనిఫిట్స్ విడుదల చేయడం లేదు. కావున రాము ఇక్కడ నుండి విధుల్లోంచి తొలగించాలని కోరారు. దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఉన్నారు.

ఆర్మూర్ లో ఫౌంటెన్ పనిచేయక సంవత్సరం అవుతున్నా..

ఆర్మూర్, ఏప్రిల్ 10 (యదార్థవాది) ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అలియాస్ బాణాల పోశెట్టి ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. అభివృద్ధి చేశా అభివృద్ధి చేశా అంటూ దబ్బు కొట్టుకోవడం కాదు ఆర్మూర్ మున్సిపాలిటీ నడిబొడ్డున అంబేద్కర్ సాక్షిగా 10 లక్షలు పెట్టి ఆర్మూర్ అందం కోసం అని గొప్పలు చెప్పి నిర్మాణం చేసినటువంటి సంవత్సరం పై అవుతున్నా కూడా దాన్ని ఉపయోగంలోకి తీసుకురాకపోవడం పని చేయక సంవత్సరం కాలం గడుస్తున్నా పట్టించుకోనటువంటి పాలకవర్గానికి నిరసనగా భాగ్యశ్రీ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఫౌంటైన్ ముందు నిరసన తెలియజేస్తూ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆర్మూర్ మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్ జీవీ నరసింహారెడ్డి ఈ విషయమై మాట్లాడుతూ ఆర్మూర్ అందం పేరుతో, అభివృద్ధి పేరుతో 10 లక్షలు పెట్టి ఫౌంటెన్ నిర్మాణం చేసి ఏ కొన్ని రోజులు ఆ ఫౌంటెన్ పని చేసిందో కానీ ఇప్పటికీ సంవత్సరం పై అవుతున్నా కూడా దాన్ని ఉపయోగంలోకి తీసుకురాకపోవడం పని లక్షల ప్రజాధనం వృధా అయ్యిందని. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ వినత పందిటి లు ఆర్మూర్ ను దోచుకోవడం దాచుకోవడం పరిపాటి అయిందని. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు అక్రమ లేపెట్టను, అక్రమ ఇంటి నంబర్లను, అక్రమంగా భూములను అక్రమించుకోవడం తప్ప అభివృద్ధి వైపు చూసిన దాఖలాలు లేవని. చివరికి లిటి యు ఎఫ్ ఐ డి సిలి యొక్క 43 కోట్ల రూపాయలు ఎక్కడికి వెళ్లాయని. మరి ఈ డబ్బులతోనైన నా జీవన్ రెడ్డి మాల్ కట్టిందా? అని ప్రశ్నిస్తూ ఆర్మూర్ నియోజక వర్గం ప్రధానంగా ఆర్మూర్ మున్సిపాలిటీ అవినీతి అక్రమాలకు కేంద్ర అడ్డగా మారి చివరికి ఆటలాడుకుం టటువంటి మైదానాలను సైతం ఆక్రమించుకునే దుర్మార్గానికి తెరలేపుతున్నారని. ఇండోర్ స్టేడియంను పట్టించుకోవడంలేదని, నవనాథపురం అభివృద్ధి చేస్తున్నానంటూ బాతాలు మాట్లాడే బాతాళ పోశెట్టి జీవన్ రెడ్డి అంబేద్కర్ సాక్షిగా ఉన్నటువంటి నవనాథ విగ్రహాలు విరిగిపోయిన కూడా పట్టించుకోకపోవడం నవనాథ గుట్టల పైన రోడ్డు వేస్తే వచ్చే కమిషన్ దీనికి రాదనా!? అని ప్రశ్నిస్తూ, వెంటనే ఆ నవనాథ సిద్ధు లను మరియు ఆ నవనాథ సిద్ధేశ్వరున్ని క్షమాపణ కోరి, అక్రమాలను ఆపి అభివృద్ధి దేనే దిశలో పనులు చేయాలని. లేనట్లయితే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆ నవనాథుల సాక్షిగా చరమగీతం పాడటలని వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించడమైనది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు నూతల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు విజయసాగర్, పోల్సుం మేఖు, బిజెపి ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షులు మీసాల రాజేశ్వర్, కార్యదర్శులు గుగులోత్ తిరుపతి నాయక్, పులి యుగంధర్, దళిత మోర్చ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ బ్యావత్ సాయికుమార్, కార్యదర్శి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

శివ నారాయణ పురం టు పటాన్ చెరు

ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం

బాలాపూర్, ఏప్రిల్ 10 (యదార్థవాది): బడంగ్ పేట్ శివ నారాయణపురం కాలనీ నుండి పటాన్ చెరువు వరకు నూతనంగా బస్ సర్వీస్ ను స్థానిక కార్పొరేటర్ లిక్కి మమత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో సాధ్యమైందని అన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రారంభించిన ఈ సేవలను అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. బస్ సౌకర్యంతో శివ నారాయణపురం, సాయి టౌన్ షిప్, సాయి ప్రభు కాలనీ వారికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. స్థానికుల కార్పొరేటర్, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీనా డిపో మేనేజర్ జే అంజనేయులు, ఇంచార్జి స్టామి గౌడ్, సిబ్బంది, కాలనీవాసులు నరహరి, లక్ష్మణ్ నాయక్, రామ్, గంగాధర్ రెడ్డి, నర్సింగ్ రావు, బి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. 22వ డివిజన్ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శివ నారాయణపురం కాలనీ నుండి పటాన్‌చెరు వరకు రోజు ఉదయం 7-30 నిమిషాలకు మీదాని డిపో బస్సు సౌకర్యము కోసం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారం ఆదేశాలతో ప్రారంభించడం జరిగింది. ఇట్టి బస్సు సౌకర్యం కల్పించడం వలన చుట్టుపక్కల కాలనీ వారితోపాటు శివ నారాయణపురం ,సాయి టౌన్షిప్ ,సాయి ప్రభు కాలనీ వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కాలనీవాసులు ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఇందుకుగాను ఎంఫ్రికి, స్థానిక కార్పొరేటర్ లిక్కి మమతా కృష్ణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కార్పొరేటర్ లిక్కి మమతా కృష్ణారెడ్డి, మీదాని డిపో మేనేజర్ జే.ఆంజనేయులు ఇంచార్జి స్టామి గౌడ్ మీదాని డిపో సిబ్బందితో పాటు కాలనీవాసులు నరహరి, లక్ష్మణ్ నాయక్, రామ్ గంగాధర్ రెడ్డి, నర్సింగరావు, బి కృష్ణారెడ్డితోపాటు కాలనీవాసులు, మహిళలు పాల్గొనడం జరిగింది.

జిల్లా బాక్సింగ్ నూతన కార్యవర్గం

తిరుపతి, ఏప్రిల్ 10 (యదార్థవాది) తిరుపతి జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ లోపఏకగ్రీవంగా ఎన్నికల కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ దేవ్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకోవడం జరిగినదని తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కోచ్ సయ్యద్ ట్రోఫాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటేశ్వరరావు, ఇంటర్నేషనల్ బాక్సర్ జి రమ్య, తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ నుండి అధ్యక్షులు వై ప్రవీణ్, కార్యదర్శి శ్రీధర్,ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.లీగల్ అడ్వైజర్స్ గా ఎండి. తయుబ్ ఎస్సేనీ వ్యవహరించారు. ఏకగ్రీవంగా కిరణ్ రెడ్డి సయుక్త కార్యదర్శిగా పట్టాభి ప్రభాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సురేష్ తదితర కార్యవర్గాన్ని 2023, నుంచి 2027 సంవత్సరాలకు గాను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎం హేమ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా శ్రీలత్ర ప్రధాన్ కోశాధికారిగా ఎన్ సాయి శివ, ఉపాధ్యక్షులుగా వి.రాజా శివ కుమార్ రెడ్డి సాయి కిరణ్ రెడ్డి, సయుక్త కార్యదర్శి సురేష్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాలుగు సంవత్సరాల పాటు వీరు ఈ పదవిలో కొనసాగుతారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ దేవ్ తెలిపారు. ఈ సందర్భంగా ద్రోణాచార్య అవార్డు గ్రహీత హేమ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు ఎన్నో మెడల్స్ సాధించారని తిరుపతి జిల్లా నుంచి కూడా పథకాలు సాధించే దిశగా కృషి చేస్తామని అన్నారు.

కేసుల్లో శిక్షల శాతం పెరగాలి

డిఎస్పి కె.సత్యనారాయణ

నారాయణపేట, ఏప్రిల్ 10 (యదార్థవాది) నారాయణపేట జిల్లా మరికల్ సోమవారం సర్కిల్ ఆఫీస్ పరిధి లోని పోలీస అధికారులకు డిస్పి కె.సత్యనారాయణ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్సైలను అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా డిస్పి మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ నేనేపట్టుదల ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడీకరించాలి తదితర అంశాల గురించి వివరించారు. షాన్ ఆఫ్ యాక్షన్, ఎసీఓ ప్రకారం ఇన్వెస్టిగేషన్ వేసి, కేసులు ఛేదించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశీలన వేసి ఫైనల్ చేయాలి. గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నమోదుగా నిర్వహించాలి. ఫోక్స్, ఎస్సి ఎస్టీ, గ్రేవ్ కేసులో తప్పతగిలిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. ఆత్మహత్యల కేసులలో అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ వేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో ఆధ్యాయనిక టెక్నాలజీ ఎవయిరంగా వినియోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి.చాలెంజిగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి. క్రైమ్ అగైనస్ట్ ఉమెన్ కేసుల్లో తప్పితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. రిసెప్షన్, క్రైమ్ వర్కింగ్, బీట్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్కింగ్, విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి తరచుగా శిక్షణ తరగతులు నిర్వహించి వారి పనితనాన్ని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు.

కరాటే విజేతలకు బహుమతులు

తిరుపతి ఎంపీ గురుమూర్తి

తిరుపతి, ఏప్రిల్ 10 (యదార్థవాది): తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గానికి చెందిన ఎఫ్.ఎన్.ఎస్.కెఐ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు గోవాలో మార్చి 29,30 తారీకులలో శ్రీ మహేశ్వర పరాశర ఇండోర్ స్టేడియంలో నిర్వహించినటువంటి మూడవ ఇనియన్ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ లో పాల్గొన్నారు. ఈ ఛాంపియన్షిప్ లో ఏడు దేశాలకు చెందిన రెండు వేల మంది. విద్యార్థులు పాల్గొనగా మన తిరుపతి జిల్లా సత్యవేడుకి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో కుమిత్, కుమిత్ (అండర్ 12, అండర్13, అండర్ 14) విభాగాలలో 8 మంది విద్యార్థులు పాల్గొనగా 10 బంగారు పథకాలు 6 వెండి పథకాలు సాధించారని కరాటే మాస్టర్ కన్యయ్య తెలిపారు. ఇదిలా ఉండగా నిన్న తిరుపతి ఎంపీ కార్యాలయంలో ఎంపీ గురుమూర్తి. చేతుల మీదుగా వారికి బహుమతులు ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి వారిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని వారిని కోరారు. మారుమూల ప్రాంతంలో నిరుపేద విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తూ వారి భవిష్యత వెలికి తీస్తున్న కరాటే మాస్టర్ కన్యయ్యను అభినందించి అలువాతో సత్కరించారు.

బూత్ స్థాయి గెలిపే లక్ష్యం కావాలి

బీజేపీ నాయకులు కొలన్ శంకర్ రెడ్డి

బాలాపూర్, ఏప్రిల్ 10 (యదార్థవాది) వచ్చే ఎన్నికలలో పార్టీ గెలుపే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు బీజేపీ సీనియర్ నాయకులు కొలన్ శంకర్ రెడ్డి సూచించారు. సోమవారం బిజెపి స్వశక్తీకరణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహేశ్వరము అసెంబ్లీ బాలాపూర్ మండల కేంద్రంలోని బూత్ 342, 349 ల కమిటీ సమావేశంలో బిజెపి బూత్ అధ్యక్షులు పేరిండి సుధాకర్, ఎం. ప్రభాకర్‌రెడ్డి ల ఆధ్వర్యంలో విడివిడిగా జరిగిన సమావేశాలలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ బూత్ గెలుపే అసెంబ్లీ గెలుపుగా సాగునున్నారు. బూత్ కమిటీలు బలోపేతం చేయాలని, ప్రధాని మోదీ ప్రభుత్వం విజయాలను ప్రజలకు వివరించాలని అన్నారు. రాయిడి శేఖర్ రెడ్డి, రవికుమార్ నాగరాజు, మల్లేశ్, సత్యయ్య ,అర్జున్ లక్ష్మా రాజు మధుసూదన్ రెడ్డి ఆర్ శ్రీనివాస్ వెంకట్ చారి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ అందజేసిన దూసరి

గోల్కొండ, ఏప్రిల్ 10 (యదార్థవాది) నక్షకుంట డివిజన్ బాయమ్మ గల్లికి చెందిన ఆర్. సత్యనారాయణకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 60 వేల రూపాయల చెక్కును రాష్ట్ర టీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ ఆయనకు అందజేశారు. సత్యనారాయణకు కిడ్నీలో స్టోన్స్ రావడం వలన ఆపరేషన్ జరిగింది. హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ద్వారా సియం ఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నారు. గోల్కొండ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు అని చెక్కును దూసరి సత్య నారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు, మంత్రులు కేటీఆర్ హరీష్ రావు, ఆర్సొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్‌కు సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు.

పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి



జీలుగుమిల్లి, ఏప్రిల్ 10 (యదార్థవాది) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెరిగిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా సోమవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు జీలుగుమిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ను ముట్టడించారు. పెరిగిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, వ్యవసాయ మోటారుకు మీటర్లను బిగించడం మానుకోవాలని, నాణ్యమైన విద్యుత్తను అందించాలని, రైతులకు ఉచితముగా కొమ్ముడి గంటలు కరెంటును అందించాలని ముందట తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుంకవెల్లి సాయి, తాటియాకులగూడెం సర్పంచ్ వనమా రాంబాబు, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్,గూడవిపేటసర్పంచ్, జొన్న సత్యనారాయణ, తమ్మన సాంబ, తమ్మన నాగేశ్వరరావు, ఉండవల్లి శిరీష్,వెలగల అజయ్, గుదం వెంకటేష్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద బ్రాహ్మలు.. ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

గ్రంథాలయ డైరక్టర్ పంతంగి మాధవి

బాలాపూర్, ఏప్రిల్ 10 (యదార్థవాది) ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేద బ్రాహ్మణుడు ఉపయోగించుకోవాలని జిల్లా గ్రంథాలయ డైరక్టర్ పంతంగి మాధవి వెంకటేశ్వర్ రావు అన్నారు. సోమవారం బడంగ్ పేట్‌లో ఒక ఫంక్షన్ హాల్ లో అధ్యక్షులు మంగ రాఘవరావు ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో టీజేపీ అధికార ప్రతినిధి వజ్ర సుధాకర్ శర్మ, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ శర్మ , ప్రధాన కార్యదర్శి విరాట్ లతో కలిసి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పక్షలు మాట్లాడుతూ తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పథకం ద్వారా అందజేస్తున్న పథకాలు, ఎ్యాసారం కొరకు అందిస్తున్న రుణ సదుపాయాలు, విదేశీ చదువుల కొరకు విదేశాలనంద విద్యా సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలు చలలో బ్రెయిన్ బక్కు, తెల్ల రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్లలో కూడ సొచ్చు మైనంత వరకు ఉపయోగించు కోవాలని విద్య ఉద్యోగ రాజకీయరంగ లలో బ్రాహ్మణులు అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం పెద్దలు రంగారావు, వెంకటరమణ, నరసింహా రావు, వేములు రమకుమార్, ఉమాశంకర్ రావు అభినవశ్రీ వెంకటేశ్వర రావు, మధుసూదన్ రావు, రాఘవులాల సుబ్రహ్మణ్యం, ప్రభ్వరరావు, ఆకళ్ళ అనురాధ, మహిళ సభ్యులు ఇందిరా దేవి కవిత, కోటారు గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు అందని జీతాలు

హైదరాబాద్, ఏప్రిల్ 10(యదార్థవాది): ఈ నెల ప్రారంభమై పది రోజులు గడుస్తున్న తెలంగాణ విద్యుత్ ఉద్యోగులకు ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం జీతభత్యాలను చెల్లించలేదు. ప్రతి నెల ఒకటి రెండు తేదీలలో విద్యుత్ ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు చెల్లించేది. ఈ నెల ప్రారంభమై పది రోజులు గడుస్తున్న విద్యుత్ శాఖలో పనిచేస్తున్న లైన్ మెన్ నుండి ఇంజనీర్ వరకు ఎవరికి ఇంతవరకు తమకు జీతాలు చెల్లించలేదని విద్యుత్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెల తాము ఇంటి అద్దెలు, తమఇంటు, పిల్లల ఫీజులు చెల్లిస్తామని, అయితే జీతాలు అందకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు వాపోతున్నారు. తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పోరాటాల ఈ నెల 17నుండి తాము సమ్మెలోకి వెళ్లలోతున్నామని, ఈ కారణంగానే తమ జీతభత్యాలు ప్రభుత్వం నిలిపి వేసి ఉండవచ్చని విద్యుత్ ఉద్యోగులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లిన ఫలితం కనిపించలేదని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మార్చి నెలకు సంబంధించిన జీతభత్యాలను తమకు చెల్లించాలని విద్యుత్ ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.